## భాద్రపద మాసము (14.09.2015 నుండి 12.10.2015)

**మొదటి వారం:** గృహములో మానసిక అశాంతి. విద్యాపరమైన అవరోధాలు, భూమి సంబంధ వివాదాలు, తల్లిగారి ఆరోగ్యము, ఆదాయములో స్వల్ప మెరుగు. నూతన ఆదాయమునకై ప్రయత్నాలు, పోటీలో విజయము, ఇరుగు పొరుగు వారితో విరోధాలు, వాహన చోదకులు జాగ్రత్తగా నడుపవలెను. ఇష్టమైన వ్యక్తులని రహస్యంగా కలుసుకొనుట, సోదరులతో విభేధాలు, వారాంతరములో ప్రయాణాలకై ప్రయత్నాలు, బంధువుల సహకారము, ముఖ్యమైన పనులు వాయిదా వేయుట మంచిది.



Dr. Eluriganti Padmaja

**రెండవ వారం:** అనవసర ప్రయాణాలు, ఒత్తిడి, అలసట, పనులు ప్రారంభించినా వాయిదా పడుట ప్రారంభంలో, స్థిరాస్తులపై పెట్టుబడి, జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి. తల్లితరపు బంధువులతో విభేదాలు, విద్యార్థులకు విద్యలో ఆటంకాలు, గృహనిర్మాణానికై ఫర్నిచర్ కొనుటకై ప్రయత్నాలు, పుణ్యక్షేత్ర సందర్శనకై దూరప్రాంత ప్రయాణాలు, సంతానములో ఒకరికి అభివృద్ధి.

**మూడవ వారం:** అభివృద్ధికరమైన జీవితం, శత్రువృద్ధి, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహం, పిల్లలకి సంబంధించిన శుభవార్తలు వినటం, వారు వృత్తిరీత్యా దూరంగా వెళ్లటం, ఎడబాటు, ప్రియమైన వ్యక్తులతో అభిప్రాయబేధాలు, ఇష్టమైన వారు దూరం కావటం, తల్లికి సంబంధించిన స్థిరాస్తుల అభివృద్ధి, అన్నదమ్ములు రావటం, గృహసంబంధ, వ్యవసాయ పనులు, విరాళాలు ఇవ్వటం.

**నాలుగవ వారం:** ఇంటికి బంధువులు రాక, తల్లిద్వారా స్త్రీల ద్వారా ధనము రాబడి, పనులు బాగా చేయగలగడం, స్నేహితుల అభివృద్ధి, వాహన సౌఖ్యం, బహుమతులు పొందడం, వస్త్రలాభం, ఆదాయాభివృద్ధి, విద్యార్థులకు స్థలమార్పు, విద్యలో చిన్న చిన్న అవరోధాలు, వృత్తిరీత్యా ఇబ్బందులు, ప్రేమికుల ఎడబాటు, భార్యాపుత్రులతో కలహము, గౌరవమర్యాదలు.

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015)

**మొదటి వారం:** తల్లితరపు బంధువులతో విభేదాలు, స్థిరాస్తులపై పెట్టుబడి ఆలోచనలు, మానసిక అశాంతి, ప్రక్కవారితో చికాకులు, మీ సలహాల వల్ల ఇతరులకు ఇబ్బందులు, భాగస్వామికి ప్రయాణ సూచనలు, రుణాలు ఫలిస్తాయి. న్యాయవాదులను సంప్రదిస్తారు. తండ్రిగారి ఆరోగ్యరీత్యా లేదా మీ కొరకై వైద్యుల సలహాలు, అధికారులతో విభేదాలు ఆకస్మాత్తుగా!

**రెండవ వారం:** ప్రారంభములో దూరప్రాంత ప్రయాణాలు, పుణ్యక్షేత్ర సందర్శన, పూజా పునస్కారాలకై ఖర్చు, శుభము, ఆరోగ్యము యత్నకార్యసిద్ధి, వృత్తిరీత్యా ప్రయాణములో నూతన స్త్రీ పరిచయం, అభిప్రాయ బేధాలు, స్త్రీలకు గర్భసంబంధ ఇబ్బందులు, అప్పుల వలన దు:ఖము, వాహనములు నడుపువారు జాగ్రత్తగా వుండుట మేలు.

**మూడవ వారం:** ఆశ్రమాలు, హాస్పిటల్స్ సందర్శన, విరాళాలు ఇవ్వటం, స్నేహితులకై ఖర్చు, అక్కచెల్లెళ్లకై ఖర్చులు, విద్యాపరమైన అంశాల్లో అవాంతరాలు, ప్రయత్న కార్యములలో విజయము, చేయు పనులలో గొప్పదనము గుర్తించబడుట, బంధువుల యందు ప్రేమ, ఆనందము, ధనదాన్య వస్త్ర లాభములు, తల్లికొరకు చేయు రుణాలు ఫలించుట, మొండి పనులు సాధించుకుంటారు.

**నాలుగవ వారం:** దగ్గర ప్రయాణాలు చేస్తారు. సోదరీలను కలవటం, మిత్రులను కలవడం, స్పెక్యులేషన్ గురించి ఆసక్తి పెరుగుతుంది. సేవకాజన మూలక సౌఖ్యము, మృష్టాన్ని భోజనప్రాప్తి, ఇష్టకార్యసిద్ధి, ధనదాన్య సమృద్ధి, సంతానములో అభిప్రాయ బేధాలు, ఉద్వేగపూరితమైన ఆలోచనలు, విద్యాగోష్టి సంతానమునకు సంబంధించిన నూతన ఆలోచనలు, ఒక వార్త చేరుతుంది.

## కార్తీక మాసము (12.11.2015 నుండి 11.12.2015)

**మొదటి వారం:** స్పెక్యులేషన్ నష్టాలు, ఆత్మీయులు దూరం కావటం, ప్రేమికుల మధ్య ఎడబాటు, వివాదాస్పద నిర్ణయాలు, ఆరోగ్యపరంగా చిన్న చిన్న సమస్యలు, దీర్ఘకాలిక రుణాలు ఫలిస్తాయి. బంధువుల సహకారము, భాగస్వామికి ప్రయాణము, వారం మధ్యలో మీకు అనవసర ప్రయాణము, పనులు వాయిదా, చికాకులు, ఆరోగ్యపరమైన అంశాల్లో వైద్యులు సంప్రదింపులుంటాయి.

**రెండవ వారం:** స్పెక్యులేషన్ అంశాలకు దూరంగా వుండుట మేలు. సంతానానికి మీకు సంబంధించిన ఖర్చులు ఎక్కువ. భాగస్వామికి వృత్తిరీత్యా మార్పులు. నూతన అలవాట్లు, పిల్లల అభివృద్ధికి ఆటంకాలు, భాగస్వామికి ఆకస్మిక ఆదాయం, అనుకోని విరోధాలు ఉద్వేగము, సంతానమునకు అనారోగ్యాలు, వృత్తిరీత్యా ప్రయాణాలు, ఆటంకాలు నూతన వ్యక్తుల పరిచయము.



**మూడవ వారం:** భార్య ద్వారా, తల్లిద్వారా ఆదాయము లభ్యము. మృదువైన వాతావరణం, నూతన బంధువు ఆగమనం, సోదరికై ఖర్చులు, చిన్ననాటి మిత్రుల కలయిక, సంతానానికి, భాగస్వామికి విద్యా పరమైన ఖర్చులు, ప్రేమికుల మధ్య అభిప్రాయ బేధాలతో ఎడబాటు, వివాదాస్పద నిర్ణయాల వలన కావాల్సిన ఆత్మీయులు దూరం చేసుకోవటము, మీ సలహాలు ఇతరులకు మేలు కలగని విధంగా ఉంటాయి.

**నాలుగవ వారం:** స్నేహితులు లేదా సోదరుల ఆలోచనలు మిమ్మల్ని సందిగ్ధములో వుంచుతాయి. వార్త మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది. శత్రుపీడ, భార్య, సంతానము వలన శ్రమకు గురి అవుతారు. ప్రయాణములు, భార్యకు అనారోగ్యము, చేసే పనుల యందు జాప్యము కలుగును. పొట్టకు సంబంధించిన అనారోగ్యము కలిగే అవకాశాలున్నాయి.

## మార్గశిర మాసము (12.12.2015 నుండి 10.01.2016)

**మొదటి వారం:** ప్రారంభములో అవసరమైన పనులు వాయిదా వేయటం మంచిది. అనవసర ప్రయాణాలు, చికాకులు, పనులు పాడవ్వటం వుంటుంది. ఆరోగ్యకరమైన అంశాల్లో జాగ్రత్తలు అవసరం. జీవితభాగస్వామికి వృత్తిపరంగా ఆదాయము, పుణ్యక్షేత్ర సందర్శనానికి దూరప్రాంతాలు ప్రయాణము, ఆదాయము స్థిరాస్తులకై పెట్టుబడికి నిర్ణయాలు, మనసు చికాకుగా, మొండి నిర్ణయాలు తీసుకోవటం, వారాంతరంలో వృత్తిపరమైన చికాకులు కలవర పెడతాయి.

**రెండవ వారం:** ప్రారంభంలో వృత్తిపరంగా ఆకస్మిక చికాకులు, పనిష్మెంట్‌లు, ట్రాన్స్‌ఫర్‌లు, ఆకస్మిక సంఘటనలు, అవమానాలు కలవపెడతాయి. అయినా భార్యాద్వార ధనము రావచ్చు. ఎలక్షన్స్ విజయము, తల్లి లేదా సంతానము వల్ల అభివృద్ధి, శుభవార్తలు వింటారు. మానసిక ప్రశాంతతో కొంత వరకు తక్కువే. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మూడవ వారం:** కోర్టు సమస్యల నుంచి విముక్తి, రుణ ప్రయత్నాలు ఫలించుట, జీవిత భాగస్వామికి అనారోగ్యం, పోటీ పరీక్షలలో విజయము, కుటుంబంలో భార్యా లేదా తల్లి వల్ల ఆదాయం, బంధువుల రాక, భార్యా భర్తల మధ్య ఎడబాటు, రుణాలకై ప్రయత్నాలు ఫలించుట, అప్పులు వసూలు, న్యాయవాదుల సంప్రదింపు, విజయాలు, కీలక అంశాల్లో పోలీసుల సహకారం.

**నాలుగవ వారం:** తండ్రిగారి నుంచి ధనము అందుతుంది. కుటుంబ అవసరాలకు పిల్లలకు సహక రిస్తారు. ఉన్నత విద్యను కోరే విద్యార్థులకు అనుకూల సమయం, పోటీ పరీక్షలలో విజయం గుర్తింపు. భాగస్వామికి ఆదాయం, విద్వాంసుల పరిచయం, రుణాలు తీరుస్తారు. వృత్తిలో ఆకస్మిక స్థానచలనం, అధికారుల ఒత్తిడి, వేధింపు, అదనపు బాధ్యతలు, మనస్థాపం, తల్లి పేరిట ఉన్న ఆస్తులు అభివృద్ధి.

**పరిహారం:** ప్రతి శనివారం దగ్గరలో ఉన్న ఆలయం సందర్శించి, నవగ్రహ ప్రదక్షిణలు చేయుట, శనివారం నియమంగా ఉండాలి. విష్ణు సహస్రనామ పారాయణం, ప్రతినెల మాసశివరాత్రి రోజు శివునికి అభిషేకం, హనుమాన్ ఆరాధన, 6 మంగళవారములు హనుమాన్ ఆలయంలో 108 తమల పాకులతో అర్చన, వృద్ధులకు, అనాదలకు సేవచేయుట. లగ్న, చతుర్ధ, వ్యయస్థానములలో కుజుడు సంచారము చేయునపుడు హనుమంతునికి ఆకుపూజ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పాలభిషేకము చేయుట చాలా మంచిది.

**గమనిక:** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

Dr. Edurupati Padmaja Rani



## మిధున రాశి : మృగశిర 3,4 పాదములు ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

ఆదాయం 11 - వ్యయం 05 రాజపూజ్యం 02 - అవమానం 02

# మిధున రాశి - నెలవారీ ఫలితములు

### పుష్యమాసము (23.12.2014 నుండి 20.01.2015)

**మొదటి వారం:** వ్యాపారములో నూతన భాగస్థులను కలుపుకుంటారు, వ్యాపార విస్తరణ దూరప్రాంతాల్లో చేయాలనుకుంటారు. విద్యార్థులకి దూరప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు, మేనేజ్‌మెంట్ రంగము వారికి ప్రోత్సాహకరము, ప్రేమికులు వివాహ విషయములో అనుకూలముగా స్పందిస్తారు.

**రెండవ వారం:** నూతన ఉత్సాహముతో కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు, గతములో మీ పెట్టుబడి అధిక లాభములు తిరిగి వస్తుంది. ఆకస్మిక ధనలాభము కలుగుతుంది, జీవిత భాగస్వామి మీపై ఆధిపత్యములై ప్రయత్నాలు చేస్తారు. వృత్తిలో శ్రమ, పోటీ పెరుగుతాయి.

**మూడవ వారం:** స్వంత ఊరులో స్థిరాస్థులు కొనుగోలు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి, మీలో ఉన్న విద్యకు సరైన గుర్తింపు ప్రోత్సాహము లభిస్తుంది, మధ్య ఆగిన విద్యను తిరిగి కొనసాగిస్తారు, భార్య భర్తల మధ్య అవగాహనా లోపము ఏర్పడుతుంది. వృత్తి వ్యాపారాలు నిరుత్సాహంగా వుంటాయి.

**నాలుగవ వారం:** వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, ఆర్థిక సమస్యలు పరిష్కారము అవుతాయి, వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు చేసే అవకాశముంది, విలువైన వస్తువులు పోగొట్టుకునే అవకాశముంది. వృత్తిమార్పుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

### మాఘమాసము (21.01.2015 నుండి 18.02.2015)

**మొదటి వారం:** జీవిత భాగస్వామికి వృత్తిలో హెూదా పెరుగుతుంది, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, దూరప్రాంత విహారాలు చేస్తారు, కుటుంబ సభ్యులతో యాత్రలు చేస్తారు, కోర్టు సమస్యలు పరిష్కరించబడతాయి. వృత్తిలో ఆశించిన హెూదా పెరుగుతుంది.

**రెండవ వారం:** నూతన ఉత్సాహంతో క్రొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు, క్రొత్త విద్యలు నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు, ప్రేమికులు వివాహ విషయంలో అంగీకారం, ఋణ సమస్యలు పరిష్కారము, విద్యార్థులకి చదువుపై శ్రద్ధ తగ్గుతుంది, తండ్రిగారి ఆరోగ్య విషయములో శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నది.

**మూడవ వారం:** రావల్సిన ధనము సకాలములో రాకపోవటము వలన ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. తల్లిగారి ఆరోగ్య విషయములలో అనుకోని చికాకులు, స్పెక్యులేషన్ వ్యాపారము ప్రోత్సాహకరముగా వుంటుంది. వృత్తిలో అనవసర వ్యక్తుల జోక్యము వలన ఇబ్బందికరంగా వుంటుంది.

**నాలుగవ వారం:** వృత్తిలో ప్రతిభకు తగిన గుర్తింపు ఆదాయము, ప్రమోషన్‌లు ఉంటాయి, పిల్లల నిర్ణయాలు మీకు చికాకులు, అసహనాన్ని కలిగిస్తాయి, వారంలో స్త్రీలనుండి ప్రోత్సాహము లభిస్తుంది, భార్య భర్తలు పరస్పరము ఒకరికొకరు సహకరించుకుంటారు. కుటుంబములో శుభకార్యాలు జరుగుతాయి.

### ఫాల్గుణ మాసము (19.02.2015 నుండి 20.03.2015)

**మొదటి వారం:** విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు, చదువు సక్రమంగా పూర్తి చేసుకుంటారు, సమయస్ఫూర్తితో వృత్తిలో వచ్చే సమస్యలు పరిష్కారము, తల్లి తరపు బంధువుల నుండి రావల్సిన ధనము వస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారము అవుతాయి. తండ్రిగారి సహకారములతో కోర్టు సమస్యలు పరిష్కరించుకుంటారు.



**రెండవ వారం:** కుటుంబంలో శుభకార్యాలు వేడుకగా జరిపిస్తారు, వృత్తిలో స్త్రీల సహకారము పెరుగుతుంది, వ్యక్తిగత అభివృద్ధికై కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటారు. క్రొత్త వ్యక్తులతో సంబంధాలు ఏర్పడతాయి, ఇతర బాధ్యతలు మోయవలసి వస్తుంది. బంధువుల ఇంటిలో బస చేస్తారు.

**మూడవ వారం:** వృత్తిలో హెూదా, గుర్తింపు లభిస్తుంది, ఇతరుల వ్యవహారాలకి మీరు మధ్యవర్తిగా వుండి నష్టపోతారు, మీ సంబంధము లేని బాకీలు మీరు చెల్లించవలసి వస్తుంది. గృహములో సమస్యలు ఎక్కువగా వుంటాయి. రహస్యంగా ఇష్టమైన వ్యక్తులను కలుసుకుంటారు. భూములపై ఆదాయము లభిస్తుంది.

**నాలుగవ వారం:** విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. మేనేజ్‌మెంట్ విద్యార్థులకి మంచి గుర్తింపు, క్రీడాకారులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. వారం మధ్యలో ముఖ్య విషయాలు వాయిదా పడతాయి, నూతన వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. పిల్లలు ఆర్థికంగా సహకరిస్తారు, మనసులో కోరికలు నెరవేరుతాయి.

### చైత్రమాసము (21.03.2015 నుండి 18.04.2015)

**మొదటి వారం:** వృత్తిపరమైన ప్రయాణాలు, వృత్తిలో ప్రమోషన్ లేదా అధికార హెూదా, సంతానానికి సంబంధించిన శుభవార్తలు వింటారు. వృత్తిలో అదనపు బాధ్యతలు, అధికారులచే ప్రశంసలు, రావాల్సిన ధనము సకాలంలో అందుతుంది. తండ్రివైపు నుంచి ప్రోత్సాహము, విద్య పరమైన గుర్తింపు, ఉన్నత విద్యకు అవకాశాలు మెరుగు. భాగస్వామికి ధనాదాయము, స్థిరాస్తులపై పెట్టుబడి యోచన, నూతన వ్యాపార ఒప్పందాలు, వారాంతరంలో విరాళాలు, గుప్తదానాలు.

**రెండవ వారం:** మానసిక ప్రశాంతత లోపిస్తుంది. విందు వినోదాలలో పాల్గొంటారు. వింత కోరికలు, సౌందర్యారాధన, తల్లి లేదా భార్య ద్వారా ధనము వస్తుంది. కుటుంబంలో బంధువుల రాక, మృదువుగా వాతావరణము, ఉన్నత విద్యకు సరైన సమయము, గృహములో ఫర్నీచర్ లేదా వాహనాల రిపేరు, వృత్తిపరంగా బాధ్యతలు పెరుగుతాయి. వృత్తిలో రావాల్సిన ఆదాయముతోపాటుగా బోనస్ రూపములో కూడా అందుతుంది. విద్యార్థులని స్థానచలనము లేదా స్కూలు మార్పుకి ఆలోచనలు.

**మూడవ వారం:** ప్రారంభములో సంతానానికి సంబంధించి విద్యాపరమైన అంశాలలో మార్పులకి ఆలోచన, భాగస్వామికి ప్రమోషన్, ఋణాలు వసూలు, పోటీ పరీక్షలలో సంతానానికి విజయము. కుటుంబంలో ఒకరికి అధికార హెూదా, సంగీత, నృత్య కళారంగాల వారికి, న్యాయవాదులకు, ఉపాధ్యాయులకు, జ్యోతిష్కులకు అనుకూలమైన సమయము, వృత్తిలో కొందరి అధికారుల ప్రవర్తన చికాకు తెప్పిస్తుంది. విందు వినోదాలో కుటుంబ సభ్యులలో పాల్గొనుట వారాంతరములో.

**నాలుగవ వారం:** విదేశీ ప్రయాణాలకి ప్రణాళికలు, బంధువుల సహకారము లభ్యము. ఎంబీఏ లాంటి వున్నత విద్యకై ఆలోచనలు, మాటవల్ల వ్యక్తులతో గౌరవము, కుటుంబంలో ఆదాయానికి లోటుండదు. వ్యవసాయము మీద స్థిరాస్తులపై ధనము రాబడి, ముఖ్యమైన పనులు వారం ప్రారంభము నుండి మధ్యదాక వాయిదా వేయుట మంచిది. ఆరోగ్యపరంగా చికాకులు, పనులు ఒత్తిడి, త్రిప్పట, అజీర్ణము వంటి వ్యాధులు, డాక్టరుని సంప్రదించి ఔషదసేవకు అవకాశాలు.

### వైశాఖమాసము: 19.04.2015 - 18.05.2015

**మొదటి వారం:** ప్రారంభంలో సంతానానికి సంబంధించి షాపింగ్‌లు, నూతన వస్త్రాలు, వస్తువులు, ఆభరణములు కొనుగోలు, వివాహమునకు నిర్ణయ సమయము, వృత్తిపరమైన ప్రయాణాలు, నూతన వ్యక్తుల పరిచయము, సంతానానికి అభివృద్ధి, వారికి సంబంధించిన శుభవార్తలు, ఋణాలు ఫలించుట, పోటీ పరీక్షలలో విజయము, న్యాయవాదులని కలవటము, స్థిరాస్తులపై అదనపు ఆదాయము, పెట్టుబడులు, వృత్తిలో అదనపు బాధ్యతలు, తల్లికి సంబంధించిన ఆదాయము అభివృద్ధి.

**రెండవ వారం:** మనసు ప్రశాంతంగా వుండదు. రకరకాల ఆలోచనలు, వింత కోరికలు, విందు వినోదాలపై ఆసక్తి, స్త్రీలకు విలువైన బహుమానాలు అందుతాయి. వృత్తిలో ప్రమోషన్స్, స్థానచలనము,

Dr. Edukuganti Padmaja Rani

అన్నదమ్ముల వలన లాభాలు. తల్లి గారికి సంబంధించి అభివృద్ధి, తల్లి వలన, సోదరుల వలన, భూమి మొదలైన వానికి సంబంధించి లాభదాయకమైన సమయము, పోటీ పరీక్షలలో విజయము, తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశము.

**మూడవ వారం:** దీర్ఘకాలిక రుణాలు వసూలు. శత్రువులపై విజయము, వ్యక్తిగత సామర్థ్యము పెంపు. శత్రు, రోగ రుణముల నుంచి విముక్తి. ఆలోచనలు అమలు పరుస్తారు. అధికారంలోని స్నేహితులు లభిస్తారు. వృత్తిపరమైన ఆదాయము పెరుగుదల. ధైర్యము, ఉత్సాహము పెరుగుతాయి. బంధువుల ఇంట బస చేసే అవకాశాలు, భాగస్వామికి అభివృద్ధి, వారాంతరములో ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. పనులకు ఆటంకాలు, స్వల్ప అనారోగ్యము.

**నాలుగవ వారం:** వివాహమునకు సంబంధించి కీలక నిర్ణయాలు, కుటుంబంలో శుభకార్యాలు రుణ సమస్యల నుండి విముక్తి, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, స్థిరాస్తులపై పెట్టుబడి, తోడబుట్టినవారి సహకారము, వృత్తిలో బాధ్యతలు పెరిగి శ్రమ, అలసట, కుటుంబ ఖర్చులు, అన్నదమ్ముల కొరకు ఖర్చులు, అద్దెలు వసూలు. వృత్తిపరమైన ప్రయాణాలు, చాలా ఆటంకాలు వృత్తిలో, నూతన వ్యక్తుల పరిచయాలు.

## జ్యేష్ఠమాసము (19.05.2015 నుండి 16.06.2015)

**మొదటి వారం:** గృహమునకు కావాల్సిన ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలపై వెచ్చిస్తారు. అన్నదమ్ముల సహకారము, వారికి శత్రువులపై విజయము, కోర్టుద్వారా చాలాకాలం ఆగిన పనులు జరగటం, రుణాలు ఫలించుట, పెట్టుబడులు, మనసు ప్రశాంతంగా వుండదు. విద్యకి, ఎంటర్‌టైన్‌మెంటుకి ఖర్చులు, కుటుంబంలో అధిక వ్యయము వుంటుంది. స్త్రీల ఆరోగ్యము, బంధువుల రాక, వస్తువుల కొనుగోలు, భూమి, పొలం, ఇల్లు లాంటి వానిపై పెట్టుబడి.

**రెండవ వారం:** పిల్లల అభివృద్ధిలో ఆటంకాలు, వృత్తిపరమైన బాధ్యతలు, దూరప్రాంతములో నిరుద్యోగుల ఉద్యోగావకాశాలు, కుటుంబపరమైన ఖర్చులు, తల్లి లేదా స్త్రీల వల్ల ధనరాబడి, కుటుంబంలో శుభకార్యాలు, నూతన వస్త్రాలు, సెంట్‌లాంటి పరిమళ ద్రవ్యాలు కొనుగోలు, దగ్గర ప్రయాణాలు వారంతరముల చేస్తారు. గవర్నమెంటు వారికి చెల్లించాల్సిన టాక్స్‌లు, తండ్రికి కూడా వైద్యపరమైన ఖర్చులు, వైద్యుల సంప్రదింపు, కంటికి సంబంధించి ఇబ్బందులు.

**మూడవ వారం:** సంతానానికి సంబంధించి అభివృద్ధి, గృహ అవసరాలకి, పిల్లల విద్యకి, ఎలక్ట్రానిక్స్ పరికరాలు కొనుగోలు, విద్యాపరంగా స్థానచలనము, గృహమార్పుకి లేదా స్కూలు మార్పుకి ప్రణాళికలు, తరచు ప్రయాణములు, ఆప్తబంధువులకు అనారోగ్యము, వివిధ రూపముల ధనవ్యయము, అగౌరవము, దేశసంచారము, బంధువులలో వైరము, చేయు వృత్తులయందు చిక్కులు, స్థిరత్వము లోపిస్తుంది.

**నాలుగవ వారం:** పుణ్యక్షేత్ర సందర్శనకై దూరప్రాంత ప్రయాణాలు, కుటుంబములో వివాహాది శుభకార్యాలు, బంధువులతో ఇల్లు సందడిగా వుంటుంది. సోదరులకు ఖర్చులు, స్థిరాస్తులపై పెట్టుబడులు, గృహమునకు సంబంధించి ఖరీదైన వస్తువులు కొనుగోలు, బంగారము, వెండితోపాటుగా విలువైన బహుమతులు, కుటుంబంలోని స్త్రీకి నూతన వస్తువులు, వస్త్రముల కొనుగోలు.

## అధిక ఆషాఢమాసము (17.06.2015 నుండి 16.07.2015)

**మొదటి వారం:** వారం ప్రారంభము చాలా విచిత్రంగా వుంటుంది. వింత కోరికలు మనసు నిలకడగా వుంటుంది. చిరాకుగా వుంటుంది. సౌందర్యారాధన, విందు వినోదాలలో పాల్గొంటారు. అంగభావముగా కనిపిస్తారు. నాయకత్వ లక్షణాలు అధికము. కోపము తొందరపాటు నిర్ణయాలు, అందరిపైన ఆధిపత్యము చూపిస్తారు. వ్యక్తిగత సామర్థ్యము, నూతన ఉత్సాహంతో కార్యక్రమాలు పూర్తి, వైద్య పోలీస్ రంగాల వారికి ప్రోత్సాహము, అనారోగ్య సమస్యల నుండి విముక్తి, వైద్యుల సంప్రదింపు, కుటుంబంలో బంధువుల సందడి, విలువైన వస్తుసేకరణ.



**రెండవ వారం:** దగ్గర ప్రయాణాలుంటాయి. కుటుంబానికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పిల్లల సంబంధించిన ఖర్చులు పెడతారు. భార్యా లేదా తల్లి ద్వారా ధనము అందుతుంది. కుటుంబములో బంధువుల రాకపోకలు అధికముగా వుంటాయి. భార్య తరపు నుండి శుభవార్త వింటారు. ఆదాయపరంగా, కనిష్ట సోదరులను గాని మిత్రులను గాని కలుస్తారు. మేలు చేసే మిత్రులు మరల కలుస్తారు. గతంలో విడిపోయిన వారు, వృత్తిలో అధికార హోదా ఏర్పడే సూచన, స్థానచలనము.

**మూడవ వారం:** బంధువుల సహకారం భార్యవైపు నుండి లభిస్తుంది. విదేశీ ప్రయాణాలకు అవకాశముంటుంది. చాలా త్వరగా ఉద్వేగాలకు, కోపానికి లోనవుతారు. వీలయినంత వరకు తొందరపాటు నిర్ణయాలు మంచివికావు. వారం మధ్యలో ముఖ్యమైన పనులు వాయిదా వేయుట అవసరం. అనవసర ప్రయాణాలు, అలసట, పనులు ఆటంకాలు ఆలస్యాలు, అజీర్ణసంబంధ సమస్యలు కలిగే సూచన, వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వుండాలి. నూతన కార్యక్రమాలకు శ్రీకారము చుడతారు.

**నాలుగవ వారం:** తల్లి లేదా సంతానము వల్ల అభివృద్ధి, శుభవార్త వింటారు. నూతన కార్యక్రమాలకు ప్రణాళికలు వేస్తారు. విరాళాలు, గుప్తదానాలు చేస్తారు కుటుంబ సమస్యలు లేదా కంటికి సంబంధించిన అనారోగ్యము వారంతరములో వుండే సూచన. వాహనాలు, ప్రయాణాల్లో జాగ్రత్తగా వుండాలి. వ్యక్తిగత సామర్థ్యము పెరుగుతుంది. సోదరీలకు సంబంధించిన ఖర్చు, విద్యాపరమైన ఖర్చులు చేస్తారు. ఒక సోదరికి విదేశీయానమునకు అవకాశాలు వస్తాయి. ఉన్నత విద్య నిమిత్తము

## నిజ ఆషాఢమాసము (17.07.2015 నుండి 14.08.2015)

**మొదటి వారం:** పరుషమైన పదజాలము వలన ఎదుటి వారిని నిందిస్తారు. కుటుంబములో కలహాలు, ఖర్చులు కుడి కంటికి సంబంధించిన ఇబ్బందులు వారం ప్రారంభంలోనే. తల్లి లేదా స్త్రీల ద్వారా ధనము అందుతుంది. బంధువైరము, జగడము, దుష్టులతో సహవాసము వృత్తిపరమైన ధననష్టము పరాక్రమము. ఉద్యోగభంగము, మిత్రుల ఇంట జరిగే కార్యక్రమములలో పాల్గొంటారు. వేళను అతిక్రమించి భోజనము చేయుట, ఇతరుల వల్ల మోసపోవుట, పనులలో జాప్యము, పనులను చెడగొట్టువారు చుట్టు చేరెదరు. దగ్గర ప్రయాణాలు.

**రెండవ వారం:** స్వంలో వారి నుండి ఎడబాటు, స్వజనులతో అకారణ కలహము. దుష్టులచే పీడ, ఆగ్రహము, వృత్తులయందు అనిశ్చిత భావము, కలసిరాలేదని దిగులు, విచారము, చేయు వృత్తి వ్యాపారముల యందు లాభము రాకుండుట, ఇష్టమైన వ్యక్తులను కలియుట, సంతానమునకు అభివృద్ధి, సత్సాంగత్యము, విద్య, వినోదము, సోదరులతో కలహము, తల్లి నుంచి ధన సహాయము లేదా మాట సహాయము, వాహనము కొనుగోలుకై ప్రయత్నాలు, విద్యాపరమైన ఖర్చులు.

**మూడవ వారం:** ప్రారంభంలోనే ఆరోగ్యపరంగా అలసట, చేయు పనులు వాయిదా, అనవసర ప్రయాణాలు, చికాకులు కుటుంబ కలహాలు, మాటల వల్ల అయినవాళ్ళతో విరోధాలు, కుటుంబ సభ్యులతో పౌరుష పదజాలము వల్ల ఆత్మీయులకి దూరము కావటము, స్థిరాస్థులకై ఆదాయం లభ్యం, రుణాలు వసూలు అవుతాయి. కుటుంబ అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. కంటికి సంబంధ వైద్యులు అవసరము. విద్యాపరమైన ఆటంకాలు, గృహ నిర్మాణ ప్రయత్నాలు వారంతరములో వృత్తిపరమైన చికాకులు, వృత్తిలో చిక్కులు నూతన పరిచయాలు.

**నాలుగవ వారం:** గుప్తదానాలు, విరాళాలు, హాస్పిటల్స్, ఆశ్రమాలు సందర్శన, కుటుంబంలో స్త్రీల ఆరోగ్యముతో స్వల్ప ఇబ్బందులు, వైద్యుల సంప్రదింపు, వారం మధ్యలో రావాల్సిన ధనము వస్తుంది. తల్లిగాని, స్త్రీల వల్ల గాని ధనము చేకూరుతుంది. పొలాలు, స్థిరాస్తులపై ఆదాయం రావటం, అదనపు పెట్టుబడి గురించి ఆలోచనలు, స్త్రీలకు ఎలక్ట్రానిక్స్ వంటి ఖరీదైన బహుమానాలు లభిస్తాయి. పరుషమైన పదాల వల్ల భార్యతో గొడవలు, అధిక ధనవ్యయం, పొలం, చిన్ననాటి స్నేహితులు లేదా అన్నదమ్ముల వలన ధనము వస్తుంది. కంటికి సంబంధించి స్వల్ప సమస్యలు.

Dr. Edupuganti Padmaja Rani

## శ్రావణ మాసము: 15.08.2015 - 13.09.2015

**మొదటి వారం:** దగ్గర ప్రయాణాలు, కుటుంబములో స్త్రీల వల్ల ధనాదాయము, తనకన్న చిన్న వారిని లేదా మిత్రులని కలుస్తారు. సంతానానికి సంబంధించిన చికాకులు, ఖర్చులు ఆందోళనగా వుంటాయి. పరాక్రమము పెరుగుతుంది. అన్నదమ్ముల సహకారము, ఖరీదైన వాహన సౌఖ్యము, సంతాన లాభము, చేయు కృషిలో వ్యర్థ ప్రయత్నములు, ప్రారంభించిన పనుల్లో అనేకమైన ఆటంకాలు, చికాకులు, సుఖము లేకపోవుట, కుటుంబ కలహాలు, భోజన సౌఖ్యము లేకుండా, మనఃక్లేశములు.

**రెండవ వారం:** ప్రియమైన వారిని కలుసుకొనుట, విందు వినోదాలలో పాల్గొనుట, ప్రేమికులు ఒక అంగీకారానికి రావటం, ధనలాభం, శుభం, ధనవస్తు, వస్త్రలాభము, ఆకస్మిక లాభాలు, స్త్రీ సౌఖ్యము, శుభ కార్యములు కుటుంబములో, పరాక్రమము పెరుగుట, ధైర్యసాహసాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుట, అన్నదమ్ములకి హోదా పెరుగుట, దగ్గర ప్రయాణాలు, నిర్ణయాలు తొందరగా తీసుకొనుట, స్వస్థానప్రాప్తి, కీర్తి, సంతోషం,

**మూడవ వారం:** శరీరారోగ్యము బాగుండును. మనస్సు ఉల్లాసంగా, బంధువులు, మిత్రులతో కలిసి ధనప్రాప్తి, సంతాన సౌఖ్యము, కార్యానుకూలలో ఇష్టసిద్ధి కలుగును. దూర స్నేహితులను కలుసుకొందురు. పుణ్యక్షేత్ర సందర్శనకై దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. భాగస్వామి వృత్తిపరమైన బాధ్యతలు పెరుగుతాయి. వృత్తిలో అదనపు బాధ్యతలు, ఆదాయము వుంటుంది. గృహనిర్మాణమునకు స్థిర నిర్ణయాలు, వాహనరిపేరు, ఫర్నీచర్, గృహ అవసరాలకి ఎలక్ట్రానిక్ వస్తువులకై ఆలోచనలు చేస్తారు.

**నాలుగవ వారం:** కుటుంబసభ్యులకు ఖర్చు, ఇంట్లో స్త్రీలకి ఆరోగ్యపరమైన ఖర్చులు, భార్యతో కుటుంబంలో అనవసరమైన కలహాలు, సంతోషము, ధనధాన్యవృద్ధి, కార్యసిద్ధి, తల్లికి ఆనందము తన ఆదాయాభివృద్ధి వలన, బంధుమిత్రుల కలయిక, కార్యానుకూలత వల్ల శాంతి, వింత కోరికలు, సౌందర్యారాధన, విందు వినోదాలలో పాల్గొంటారు. ఆకస్మికలాభము, మాతృసౌఖ్యము, మేనమామ వలన లాభము, ప్రయత్న కార్య జయము, సన్మానము, దేహసౌఖ్యము, వస్త్రలాభము.

## భాద్రపద మాసము (14.09.2015 నుండి 12.10.2015)

**మొదటి వారం:** స్థానచలనము లేదా ఇల్లు మార్పు, విద్యార్థులకి ప్రాథమిక విద్యలో చిన్న చిన్న ఆటంకాలు, శరీర ఆరోగ్యము, ఉత్సాహం పెరుగుతాయి. అందరితో కలివిడిగా, జీవిగా వుంటారు. మంచిపేరు, కీర్తి, భాగస్వామికి వత్తిలో మార్పు, అదనపు బాధ్యతలు పెరుగును. ప్రేమికులు ఒక అంగీకారానికి వస్తారు. ఇష్టమైన వ్యక్తులతో విందు వినోదాలు సంతానములో ఒకరికి చక్కని అవకాశములు వస్తుంది. స్త్రీలకు అనుకూల సమయం, కుటుంబములో స్త్రీలకి ఖర్చు చేయాల్సి వస్తుంది. గర్భసంబంధ అనారోగ్యాలు సూచన.

**రెండవ వారం:** ప్రారంభములో ప్రయాణాలు, భార్యతరపు బంధువుల సహకారము లేదా తల్లి తరపు బంధువులు వ్యాపారములో లాభదాయకంగా వుంటుంది. నాయకత్వలక్షణాలు, పోటీతత్వము పెరుగుతాయి. బంధువులు, ఇరుగుపొరుగు స్నేహితులపై ఆధిపత్యము, వృత్తిలో మార్పు అభివృద్ధి ఆశించిన విధంగా, ప్రయాణాలలో జాగ్రత్త వహించాలి. ఆటలలో నైపుణ్యం, పోటీల్లో విజయాలు, వారం చివరలో ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా మంచిది. అనుకోని ఆటంకాలు, సమస్యలు ఆరోగ్యపరంగా అజీర్ణము.

**మూడవ వారం:** నూతన ఒప్పందాలు చేసుకుంటారు. స్థిరాస్తులు, వాహనాలు పెట్టుబడి, తల్లికి సంబంధ వైద్య ఖర్చులు, వాహనాలు వేగంగా నడిపేవారు జాగ్రత్తగా వుండుట అవసరము. గృహంలో మానసిక అశాంతి, విద్యలో ఆటంకాలు, భూసంబంధ తగాదాలు, ఇబ్బందులు, తల్లిగాని, స్త్రీ ద్వారా గాని ధనం వస్తుంది. సంతానము అభివృద్ధి, ఒక శుభవార్త అందుతుంది. మాతృసౌఖ్యము, బంధువులు రాకతో ఇల్లు హడావుడిగా వుంటుంది. హాస్పిటల్స్ సందర్శన, విరాళాలు ఇవ్వటం.



**నాలుగవ వారం:** ఇంట్లో శుభకార్యాలు, విందు వినోదాలు, మాతృసౌఖ్యము, తల్లిగారి ఆదాయము అభివృద్ధి, ప్రేమ వ్యవహారములలో అపజయము, తలచిన పనులకు ఆటంకాలు, వివాహాది విషయాల్లో ఒక కీలక నిర్ణయము, నిద్రపట్టకపోవుట, శిరోబాధ, మనస్సుకు సంకటము దగ్గర ప్రయాణాలు, సోదరిని కలుసుకోవటం, మిత్రులను కలుసుకోవటం, అభివృద్ధికరమైన జీవితం, వాహనమునకు రిపేరు, వాహనము నడిపేవారు జాగ్రత్తగా వుండాలి.

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015)

**మొదటి వారం:** మనసులో కోరికలు నెరవేరుతాయి. ఇష్టమైన వ్యక్తుల్ని కలుసుకుంటారు. ప్రేమికులు ఒక అంగీకారానికి వద్దామనుకునే కాలము. పోటీలో విజయము. అన్నదమ్ముల సహకారము. స్థిరాస్తులపై పెట్టుబడి, తల్లిగారి ఆదాయము అభివృద్ధి, మాతృసౌఖ్యము, సోదరిలకు బహుమానాలు ఇస్తారు. సంతానానికి ఉన్నత విద్యకై ప్రయత్నాలు, ఖర్చు, సంగీత నృత్య కళలకు సంబంధించిన విద్యలలో రాణింపు, కుటుంబములో ఒకరికి ఉద్యోగావకాశాలు, పోటీ పరీక్షల్లో రాణింపు, నిరుద్యోగులకు అవకాశాలుంటాయి.

**రెండవ వారం:** క్రీడాకారులకి విజయము, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారు. తోబుట్టువులు, ఇరుగుపొరుగు, స్నేహితుల మధ్య సత్సంబంధాల మధ్య ఇబ్బంది. స్థిరాస్తులు, వాహనాలు, విక్రయించడానికి ప్రయత్నం, శత్రువులు ముందంజ, సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధించి దూరప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు, తండ్రికై ఖర్చు, చికాకులు, నిద్రలేమి, అదనపు బాధ్యతలు, పన్నులు చెల్లిస్తారు. వృత్తిపరంగా అనుకూలం ప్రయాణంలో ప్రమాదాలు జరిగే అవకాశం, వారం మధ్యలో ముఖ్యమైన పనులు వాయిదా వేయుట చాలా అవసరం.

**మూడవ వారం:** ప్రారంభములో అనవసరప్రయాణాలు, అజీర్ణసమస్యలు, ప్రయాణములో ఆటంకాలుంటాయి. చేద్దామనుకున్న పనులు వాయిదా, చికాకులు, సోమరితనము, బుద్ధి నిలకడగా వుండదు. నిరాశ, స్నేహితుల వలన మోసము, సంతానము వలన ఆందోళన, కష్టనష్టములు, ప్రేమికుల ఎడబాటు, పిల్లలకి అభివృద్ధి, వృత్తిరీత్యా ఇబ్బందులు ఎదుర్కొవడము, దూరప్రాంతానికి సంతానము విద్యపరంగా వెళ్లే అవకాశాలు, వృత్తిపరమైన ప్రయాణం, దానిలో చికాకులు, నూతన వ్యక్తుల పరిచయము.

**నాలుగవ వారం:** కుటుంబములో బంధువుల రాక, భార్య లేదా తల్లి ద్వారా ధనాదాయము, గృహానికి, స్థిరాస్తుల అభివృద్ధికి, తల్లి ఆరోగ్యం, భూ సంపద అంశాలకై ఖర్చులు పెరుగుతాయి. స్థిరాస్తులపై వున్న సమస్యలు పరిష్కారం, గృహములో మరమ్మత్తులు, సొంత ఊరు సందర్శన, తల్లికి సంబంధించి స్థిరాస్తులపై ఇబ్బందులు, సంతానానికి విద్యపరమైన ఖర్చులు, వృత్తిలో అభివృద్ధి వుంటుంది. జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగావకాశాలుంటాయి. ఆశించిన విషయాల్లో నిరాశ, వస్త్రలాభం, బుద్ధికుశలత, గౌరవం, ఆకస్మిక కలహాలు కుటుంబ సభ్యులతో

## కార్తీక మాసము (12.11.2015 నుండి 11.12.2015)

**మొదటి వారం:** స్థిరాస్తి మార్పుకై ప్రయత్నాలు, పాతవి మార్చి కొత్తవి మొదలు పెట్టడం, భూ, గృహ, స్థిర ఆస్తుల సమస్యలు పరిష్కారం, తల్లితరపు బంధువులతో విరోధము, జీవిత భాగస్వామి వృత్తిలో అభివృద్ధి, విద్యార్థులకి విద్యపరమైన ఆటంకాలు, తల్లిగారికి వైద్య సదుపాయాలు ప్రక్కవారితో విరోధాలు, మానసిక అశాంతి, ప్రయాణాల్లో వాహనము నడపటములో జాగ్రత్తగా వుండాలి. విదేశీ అవకాశాలు, తల్లితరపు బంధువుల సహకారము, వారాంతరములో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది.

**రెండవ వారం:** రుణాలు ఫలిస్తాయి. న్యాయవాదులు, వైద్యులని సంప్రదిస్తారు. బంధువులతో విరోధము, అధికారులతో విబేధాలు, తండ్రి ఆరోగ్యముకై శ్రద్ధ, శరీరారోగ్యము శత్రునాశనము, దుఃఖ నివృత్తి, ప్రయత్న కార్య విజయము చేయు పనులలో గొప్పదనము గుర్తించుట, పనిలో అభివృద్ధి, ధనదాన్య వస్త్రలాభములు కలుగుట, అన్నింటా జయము, బంధువులయందు ప్రేమ, ఆకస్మాత్ కలహము, జయము, సంతానము అభివృద్ధి, శుభవార్త వినుట. తల్లి వలన సంతానము వలన లాభాలుంటాయి. మనసుకు విస్మయం కలిగే వార్త వింటారు.

Dr. Edupuganti Padmaja Rani

**మూడవ వారం:** మానసిక ఆందోళన వుంటుంది. వింతకోరికలుంటాయి. విందువినోదాలలో పాల్గొనాలని కుటుంబములో బంధువుల రాక వుంటుంది. వాహనసౌఖ్యము, భయము, అలసట, అనారోగ్యము, బంధువిరోధములు, రుణాలు ఫలిస్తాయి. అధికారులతో వేదింపులు, చికాకులుండవచ్చును. ఇరుగుపొరుగు వారిని సంప్రదింపులు, చిన్ననాటి స్నేహితులు, తమ్ముడి లేదా చెల్లెల్ని కలవవచ్చు. దగ్గర ప్రయాణాలుంటాయి. పోటీ పరీక్షలకై విద్యార్థులు బాగా కృషి చేయాల్సి వుంది. వ్యవసాయము చేసే ఆలోచన, తల్లితరపు బంధువులలో స్థిరాస్తి గొడవలు, వ్యాపార విస్తరణ ప్రయత్నం.

**నాలుగవ వారం:** స్థానచలనము లేదా గృహమార్పు, పుత్రప్రాప్తి, సంతాన అభివృద్ధి, ఆకస్మిక ధనలాభం, ఇష్టసిద్ధి, స్త్రీసౌఖ్యం, వస్తులాభం, రియల్‌ఎస్టేట్ రంగము వారికి ప్రోత్సాహము, సంతానము, ఆత్మీయులు దూరం కావటం, స్థిరాస్తి విషయంలో చికాకులు, తల్లి ఆరోగ్యం చికాకులు, వృత్తిలో ఇతరుల జోక్యము, మార్పుకి ప్రయత్నాలు, అదనపు బాధ్యతలుంటాయి. ఇష్టమైన వ్యక్తులని కలవటం, విందు వినోదాలలో కలవటం, వివాహ విషయంలో ఒక అంగీకారానికి వచ్చే సమయం.

## మార్గశిర మాసము (12.12.2015 నుండి 10.01.2016)

**మొదటి వారం:** స్త్రీలకు ఖరీదైన బహుమానాలు అందుతాయి. శుభకార్యాలు, విందు వినోదాలలో పాల్గొనుట, సంతానమునకు సంబంధించి మంచి వార్తలు వినుట, ఒకరికి చక్కని ఉద్యోగం రావటం, వృత్తిపరమైన ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తులు చిట్స్ ఇన్సురేన్స్ స్థిరాస్తులపై ఆదాయము, ప్రారంభములో ముఖ్యమైన పనులు వాయిదా వేయాలి. అనవసర ప్రయాణాలు, ఆటంకాలు, చికాకులు, విరోధాలు, ద్రవ్యనాశనము, అధికారుల కోపము, భాగస్వామి నుండి ఆదాయము లభ్యము.

**రెండవ వారం:** పొట్టకు సంబంధించిన అనారోగ్యము, త్రిప్పుట, ప్రయాణాలు, ప్రతి విషయంలో నిస్పృహ, సరిహద్దు తగాదాలు, మనస్సుకి సంతోషము లేకుండుట, జీవితభాగస్వామి అనారోగ్యము, చేసే పనులలో ఆటంకాలు, భార్యతో ఎడబాటు, దూరప్రాంతము ప్రయాణాలు, శత్రువులు బలపడతారు. వృత్తిపరమైన చికాకులు, ప్రయాణాలు, నూతన పరిచయాలు అసహనాన్ని కలిగిస్తాయి. తరువాత సంతానం, తల్లి వలన అభివృద్ధి లాభాలుంటాయి. వార్త విస్మయాన్ని కలిగిస్తుంది.

**మూడవ వారం:** ప్రారంభములో మనసు ప్రశాంతముగా వుండదు. ఊహల్లో విహరిస్తారు. విందు వినోదాలపై ఆసక్తి, వ్యాపార భాగస్థులతో, భార్యతో విభేధాలు, చికాకులు, ఎడబాటు, సంతానార్థులకి ఆటంకాలు, ఆకస్మిక వార్తలు, మనసుకి కష్టం కలిగిస్తాయి. పిల్లల విషయంలో ఇబ్బందులు, కోపం పెరుగుతుంది. నిర్ణయాలు వేగంగా తీసుకుంటారు. ఇష్టమైన వ్యక్తులు దూరం కావటం, తగని నిర్ణయాల వలన ఇబ్బందులు, స్థిరాస్తి సేకరణ ప్రయత్నాలు, మిత్రుల కొరకు అన్నదమ్ముల కొరకు ప్రయాణాలకై వారి ఆరోగ్యంకై ఖర్చు ఉండే సూచన.

**నాలుగవ వారం:** ఇష్టమైన వ్యక్తులు దూరం కావటం, మిత్రులు, ఇరుగుపొరుగు సోదరుల సహకారంతో సమస్య పరిష్కారము, స్పెక్యులేషన్, తెలివితేటలతో, మీడియేటర్‌షిప్, పందాలు మొదలైన వాని వలన లాభాలుంటాయి. సంతానము, భార్య వలన శ్రమకు గురి అవుతారు. నిరుత్సాహము, అపకీర్తి కలుగును. బంధుమిత్ర పరివారాది సమస్తజన విరోధము, ప్రయత్న కార్యాములందు అపజయము, ప్రక్కవారిలో ఊహించని గొడవలు, మానసిక అశాంతి, స్వల్ప అనారోగ్యాలు, ఔషదసేవలుంటాయి.

**పరిహారం:** ప్రతి శనివారం దగ్గరలో ఉన్న ఆలయాన్ని సందర్శించి, నవగ్రహములకు ప్రదక్షిణలు చేయాలి, 8 శుక్రవారములు కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించి, కుంకుమ అర్చన చేయాలి, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివునికి అభిషేకం, అనాద శరణాలయాలకు శక్తి కొలది విరాళం ఇచ్చుట, వృద్దులకు సేవచేయుట. రుద్ర నమక త్రిశతి నామావళి పఠించాలి, నల్ల నువ్వులు, బెల్లం ఆవుకి తినిపించాలి, పుణ్యబలము పెంచుకోవాలి, శ్రీరామ జయ రామ జయ జయ రామ పఠించాలి.

**గమనిక:** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.





## కర్కాటక రాశి : పునర్వసు 4 పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

ఆదాయం 05 - వ్యయం 05 రాజపూజ్యం 05 - అవమానం 02

# కర్కాటక రాశి - నెలవారీ ఫలితములు

## పుష్యమాసము (23.12.2014 నుండి 20.01.2015)

**మొదటి వారం:** వ్యాపార భాగస్థులతో విభేదాలు, జీవిత భాగస్వామితో సమస్యలను పరిష్కరించుకోవటము, స్పెక్యులేషన్ వ్యాపారము, జూదము మొదలగు వానిలో నష్టాలుంటాయి. ఋణాలు చెల్లించే ప్రయత్నాలు, అధికారులతో రాజీలు చేసుకోవటము, ఉద్యోగములో అభివృద్ధి, ఆకస్మిక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు.

**రెండవ వారం:** వ్యక్తిగత సామర్ధ్యము పెరుగుతుంది, సంఘంలో గౌరవము, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి, సంతానానికి దూరప్రాంతములో ఉద్యోగ అవకాశాలు లభ్యము, ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీలో విజయము లభిస్తుంది. వృత్తిలో సహోద్యోగుల సహకారము లభిస్తుంది.

**మూడవ వారం:** కుటుంబములో శుభకార్యాలు, ఆత్మీయులు దూరము అవుతారు. మీరు తీసుకున్న నిర్ణయాలతో ఇతరులకి నష్టముంటుంది. ప్రయాణాల్లో ఇబ్బందులు, విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. నూతన వ్యాపార ఒప్పందాలు, ప్రేమికుల మధ్య పరస్పర అవగాహన.

**నాలుగవ వారం:** ప్రయాణములో జాగ్రత్తలు, వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వుండాలి. ఆకస్మిక సంఘటనలు, ఆత్మీయులు దూరము కావటము, నిరుద్యోగుల దూరప్రాంత ఉద్యోగావకాశాలు, నూతన ఒప్పందాలు, వృత్తిలో అదనపు బాధ్యతలు, భాగస్తులతో రాజీలు.

## మాఘమాసము (21.01.2015 నుండి 18.02.2015)

**మొదటి వారం:** సాంప్రదాయాలను గౌరవించటము, పుణ్యక్షేత్రాలు దర్శించటముంటుంది. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. జీవిత భాగస్వామి పెత్తనము చెలాయించటము, అధికారునికై ఇద్దరు పోటీ, స్థిరాస్తిపై విలువలు, ఆదాయము పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభము.

**రెండవ వారం:** భార్యా భర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు, క్రొత్త వ్యక్తుల పరచయాలు రహస్యంగా కలుసుకోవటం వృత్తిలో అభివృద్ధి, అదనపు బాధ్యతలుంటాయి. అనారోగ్య సమస్యలు, సంతానాన్కి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత అలవాట్లకి ధనము వ్యయము చేస్తారు.

**మూడవ వారం:** బంధువులతో సమస్యలు పరిష్కరించుకుంటారు, ఇష్టమైన వ్యక్తులు దూరము అవుతారు, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి, వ్యసనాలకి లోనుకాకుండా, జాగ్రత్తపడాలి, మనసుకి కష్టం కలిగే వార్తలు, వాహనాలతో ఇబ్బందులు, ప్రమాదాలు, చెడ్డ వ్యక్తులతో పరిచయాలకి దూరంగా వుంటే మేలు.

**నాలుగవ వారం:** జీవిత భాగస్వామికి దూరంగా ఉద్యోగావకాశాలు, తాత్కాలిక ఎడబాటుంటుంది. పిల్లల అభివృద్ధికి అడ్డంకులు, ఆత్మీయులతో మనస్పర్ధలు వస్తాయి, విహార యాత్రలలో పాల్గొనటము, వ్యక్తిగత ఆరోగ్యానికి భంగము, ఔషధ సేవలు.

## ఫాల్గుణ మాసము (19.02.2015 నుండి 20.03.2015)

**మొదటి వారం:** సంతానాన్కి దూరప్రాంత ఉద్యోగ అవకాశాలు, మనసులోని కోరికలు నెరవేరటం, తల్లితరపు బంధువుల సహకారము, వ్యక్తిగత అభివృద్ధికి క్రొత్త కోర్సులు అధ్యయనము, ఉపాధ్యాయులు నూతన ఉద్యోగ అవకాశాలు లభ్యము, భాగస్వాముల మధ్య విభేదాలుంటాయి.

**రెండవ వారం:** ఆత్మీయులను కలుసుకుంటారు, దైవభక్తి పెరుగుతుంది, కుటుంబంలో ఒకరికి గౌరవము, హెూదా పెరుగుతాయి, సంఘంలో పేరు ప్రతిష్టలు, గౌరవము పెరుగుతాయి, స్త్రీలకు ఉద్యోగ అవకాశాలుంటాయి. ఇరుగు పొరుగుతో సత్సంబంధాలుంటాయి, స్పెక్యులేషన్ మొదలగు వానిలో నష్టములు.

**మూడవ వారం:** బంధువులతో సమస్యలు పరిష్కారము అవుతాయి. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. ఆత్మీయులు దూరము అవుతారు, ఆకస్మికాదాయం లభ్యము అవుతుంది. పుణ్యక్షేత్ర సందర్శనాలు, ఆరోగ్యముకై జాగ్రత్తలు తీసుకుంటారు.

**నాలుగవ వారం:** వ్యక్తిగత హెూదా పెరుగుతుంది, వ్యాపార అవసరాలకు నూతన వాహనాలు సమకూర్పు, క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. విద్యార్థుల సామర్థ్యము పెరుగుతుంది. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణాలు జీవిత భాగస్వామితో సమస్య పరిష్కారము.

## చైత్రమాసము (21.03.2015 నుండి 18.04.2015)

**మొదటి వారం:** దూరప్రయాణాలకి అవకాశము. పుణ్యక్షేత్ర సందర్శన, తండ్రిగారి సహకారము, అధికార, రాజకీయ నాయకుల ప్రోత్సాహం, పెద్దవారితో కలిసి నూతన వ్యవహారములు ఎగ్రిమెంట్స్‌కి అవకాశము. పార్టీలు మారే అవకాశాలు, వారం ప్రారంభమున వుండును. కుటుంబంలోని స్త్రీలకు వృత్తిపరమైన అభివృద్ధికి, నిరుద్యోగులకు అవకాశాలు. వారాంతరములో సంతానము లేదా తల్లిగారి వలన లాభాలు. ఒక వార్త విస్మయము.

**రెండవ వారం:** వృత్తిపరమైన బదిలీలు, వృత్తిలో కొలీగ్స్ శ్రేయోభిలాషులకై ఖర్చు, తోటివారితో వృత్తి పరమైన సహకారలోపము, అదనపు బాధ్యతలు, సంతానానికి వారి వృత్తిరీత్యా ఖర్చు చేయాల్సి రావటము, స్త్రీ సంతతికి కంప్యూటర్ రంగములో చక్కని విదేశీ అవకాశాలు, విరాళాలు, గుప్తదానాలు, పరామర్శలు, వ్యక్తిగత పనుల రీత్యా బంధువుల ఇంటిలో విడిది. పుణ్యక్షేత్ర సందర్శన, పెద్ద వారిని కలవటము.

**మూడవ వారం:** దగ్గర ప్రయాణాలు, తనకన్న చిన్న సోదరులని, మిత్రులని కలిసి మాటామంతీ, ఇరుగుపొరుగుతో సంప్రదింపులు, సంతానం, వృత్తి నివృత్తికకై దూరప్రాంతాలకు వెళ్లటం, తల్లిగారి స్థిరాస్తులకు పెట్టుబడి పెట్టి వృత్తి ప్రారంభానికి ఆలోచనలు, సంఘంలో రాజకీయ నాయకులని కలుసుకునే అవకాశాలు, తండ్రిగారికి దైవభక్తి, పుణ్య కార్యక్రమాలు, సేవ వంటివి చేయుట.

**నాలుగవ వారం:** సంతానార్థులు జాగ్రత్తగా వుండాలి. స్పెక్సులేషన్, షేర్స్, పందాలు, లాటరీలు మొదలైన వానిలో జాగ్రత్తలు, దూరప్రాంతములో వ్యాపార విస్తరణ ఆలోచనలు, ఉద్యోగస్థులకు ట్రాన్స్‌ఫర్లు, వృత్తిలో నిందలు, అకారణ కలహము, మనోవైకల్యములు, ఆత్మీయుల నుండి వియోగము, విదేశీ ప్రయాణము గురించి ఆలోచన, తల్లి లేదా భార్య తరపు బంధువుల నుండి సహకారము. భాగస్వామికి ప్రయాణము సూచన.

## వైశాఖమాసము (19.04.2015 నుండి 18.05.2015)

**మొదటివారం:** వృత్తిలో అధికార హెూదా, కీలక నిర్ణయాలు, ధైర్యంగా అధికారులని కలవటముంటుంది. అనుకోని చికాకులు వృత్తిపరంగా, కొలిగ్స్‌తో అభిప్రాయ బేధాలతో ప్రశాంతత తక్కువ. వృత్తిపరమైన ప్రయాణాలు, నూతన వ్యక్తుల పరిచయాలు, ఆటంకాలు ఎక్కువ. వివాదాలున్నప్పటికీ కార్యములందు జయము. ద్రవ్యలాభము వృత్తిలో అభివృద్ధి వుంటుంది. మంచి గౌరవము, ప్రియ సంభాషణలు.

**రెండవ వారం:** మనసు ప్రశాంతత తక్కువ. వింత కోరికలు, ఊహల్లో తేలియాడుట, విందు వినోదాల్లో పాల్గొనుట, సౌందర్యరాధన, బంధువుల ఇంటలో విడిది. స్త్రీ సౌఖ్యము, వృత్తిలో అభివృద్ధి, ఆదాయము, కుటుంబంలో స్త్రీలకి విలువైన వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు సమకూర్పు, మిత్రులని కలిసి శుభకార్యాల్లో పాల్గొనుట, సంతానము అభివృద్ధి, ఆనందకరమైన వాతావరణము.



**మూడవ వారం:** విదేశీ మిత్రుల సహకారంతో సంతానం, ఉన్నత విద్యకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల ఆదాయము పెరుగుతుంది. విదేశీ మిత్రులు, ద్రవ్యం వలన లాభం వుంటుంది. స్థిరాస్తులపై ఆదాయం, ముఖ్యమైన కార్యక్రమాల నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లి బస చేస్తారు. ఇష్టమైన వ్యక్తుల్ని కలుస్తారు. ఆడవారు అభివృద్ధిలో వుంటారు. విందు వినోదాలు వ్యసనాల కొరకు అధిక ధనవ్యయం చేస్తారు.

**నాలుగవ వారం:** సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధించి దూరంగా వెళ్లే అవకాశాలు, కంటికి, పంటికి సంబంధించిన విషయాలలో జాగ్రత్త అవసరము. స్పెక్సులేషన్ కలిసి వచ్చే అవకాశాలున్నాయి. కుటుంబకోసము శుభకార్యాలు, పుణ్యక్షేత్ర సందర్శన కొరకు అధిక ధనవ్యయము, విదేశీ ప్రయాణాలకై యోచన, భార్య లేదా తల్లి తరపు బంధువుల సహకారము వుంటుంది. వారం చివరలో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది.

## జ్యేష్టమాసము (19.05.2015 నుండి 16.06.2015)

**మొదటి వారం:** తల్లి లేదా సంతానము వలన లాభాలు. ఒక వార్త ఆనందాన్నిస్తుంది. ప్రమోషన్ వల్ల, అధికారుల ఆదరణ, అన్నదమ్ముల సహకారం, అంతటా అనుకూలత, అద్దెలు వసూలు అవుతాయి. న్యాయపరమైన అంశాలలో అనుకున్న తీర్పులు, రుణాలు తీరుస్తారు. భూ సంబంధిత పన్నులు చెల్లింపు, స్థిరాస్థిపై పెట్టుబడి, ఆదాయం, స్పెక్యులేషన్ కలిసి వచ్చే సూచనలున్నాయి. శుభం, సౌఖ్యము, తీపి పదార్థాలు భుజించుట ఆనందకరమైన వాతావరణము.

**రెండవ వారం:** నూతన పదవులు ప్రాప్తి, గౌరవము, ఆరోగ్యము, సుఖఫలములు, మధుర పదార్థభక్షణాలు, ధనలాభం, స్వకార్య నిమిత్తం బంధువుల ఇంట రెండు, మూడు రోజులు బస చేసే అవకాశము. అదే సమయంలో ఇంటికి బంధువుల రాక, ధనం రాబడి, తల్లి లేదా స్త్రీల వలన మృదువైన వాతావరణం, కుటుంబంలో విందు, వినోదాలు, లక్జరీ జీవితము, విదేశీ మిత్రుల ద్వారా దూర ప్రాంతం నుండి వార్త, ఆదాయాభివృద్ధి, ఆశించిన ఆనందము.

**మూడవ వారం:** వారమంతా సంతోషదాయకమైన వాతావరణం, గృహంలో శుభకార్యాలు, విందు వినోదాలు సందడి. శుభం, సంపదాభివృద్ధి, ఆరోగ్యం, బంధుమైత్రి, పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. సౌఖ్యము, దేహసౌందర్యము ఇనుమడిస్తుంది. తండ్రి నుంచి సహకారము, విద్యాపరమైన లాభాలుంటాయి. ఇష్టమైన వారిని కలుసుకొనుట, అధిక మొత్తంలో ధనము అందుతుంది. రహస్య ఆదాయం లభ్యము. విదేశీ మిత్రుల నుండి అనుకున్న ప్రయత్నాలు ఫలింపు.

**నాలుగవ వారం:** ముఖ్యమైన పనులు ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. ప్రారంభంలో రెండు దినములు అనవసర ప్రయాణాలు, ఆరోగ్యపరంగా స్వల్ప ఔషద సేవలు, అజీర్ణము లాంటివి కలవరపెడతాయి. పుణ్యక్షేత్ర సందర్శన, దేవాలయ దర్శనమునకై దూరప్రాంత ఆకస్మిక ఆలోనలు వస్తాయి. సంతానము వల్లగానీ, ఆలోచనలవల్లగానీ అవార్డుల రూపంలో, వృత్తిపరంగాగానీ ఆకస్మిక ధనరాబడి వుంటుంది. వివాహ విషయములో స్థిర నిర్ణయాలు ఏర్పర్చుకుంటారు.

## అధిక ఆషాఢమాసము (17.06.2015 నుండి 16.07.2015)

**మొదటి వారం:** ముఖ్యమైన నిర్ణయాలు, హాస్పిటల్స్ లేదా ఆశ్రమాల సందర్శన వుంటుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, అన్నదమ్ముల కొరకు ఆర్థిక సహకారాలు అందిస్తారు. అనవసర వ్యయాలు, డిపాజిట్‌లు చేస్తారు. కుటుంబంలో వ్యక్తి కొరకు వైద్యపరమైన ఖర్చులు, శత్రువులపై కేసులు, స్పెక్యులేషన్, షేర్స్ లాంటివి నష్టము. గవర్నమెంటుకి టాక్స్ చెల్లించాల్సిన అవసరముంటుంది. ప్రయాణాల్లో వాహనాలు నడపడంలో జాగ్రత్త అవసరము.

**రెండవ వారం:** తోబుట్టువులలో స్పర్ధలకి అవకాశము, మిత్రులకి సహకారము అందించడంలో అభిప్రాయబేధాలుంటాయి. అనారోగ్యాలు, రుణాలు మొదలైన వాటికై తోబుట్టువుల సహకారము, ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు తగ్గుతాయి. భాగస్వామి ఆస్తులతో పెట్టుబడి యోచన, సంతానార్థులు,



Dr Eduponiti Padmaja Rani

విద్యార్థులు ఆలోచనలు, ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. కంటికి సంబంధించిన అనారోగ్యాలుండే అవకాశాలు, అన్ని విషయాల్లో ఆచితూచి అడుగువేయాలి.

**మూడవ వారం:** స్థానచలనము, బంధువులకి ఆరోగ్యపరమైన ఇబ్బందులు, స్నేహితులతో, ప్రియమైన వారితో స్పర్థలు, జ్వరములు, శరీరానికి దెబ్బలు, దూరప్రాంతమునకు వెళ్లాల్సి వస్తుంది. అధిక వ్యయము, సంతానములో ఒకరికి విదేశీ అవకాశాలు, దీర్ఘకాలిక పెట్టుబడులకై ఆలోచనలు తీవ్రంగా ఉంటాయి. వారాంతరాల్లో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు వాయిదా వేయుట చాలా అవసరము. న్యాయపరంగా, వైద్యపరంగా, ఋణాలని పెట్టుబడులని అధికంగా ధనము ఖర్చు చేస్తుంటారు.

**నాలుగవ వారం:** చిన్ననాటి మిత్రులు ఇంటిలో బస చేస్తారు. పుణ్యక్షేత్రాలు, స్వామిజీలు, గురువులు దర్శనార్థం దూరప్రాంత ప్రయాణాలు, స్త్రీల వలన ధనప్రాప్తి, వస్త్ర, ధన, ప్రాప్తి, సంతోషము. మెడికల్ బిల్స్, ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడం, స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, వైద్యపరమైన ఆకస్మిక ఖర్చులు, భాగస్వాములతో లిటిగేషన్ సెటిల్‌మెంట్స్, స్థిరాస్తులపై పెట్టుబడులు, వారాంతరములో ఒక వార్త దూరప్రాంతం నుంచి అందుతుంది.

## నిజ ఆషాఢమాసము (17.07.2015 నుండి 14.08.2015)

**మొదటి వారం:** నాయకత్వ లక్షణాలు అధికంగా వుంటాయి. భూమి, పొలం కొనే అవకాశాలు కుటుంబ పరమైన ఆదాయము భారీగా లభ్యము. ఖర్చులు కూడా అధికమే. సంతానానికి సంబంధించి, వృత్తికి సంబంధిత ఖర్చులు అధిక పెట్టుబడులు నిర్మాణ నిమిత్తమే. మానసిక అంశాలుగా వుంటుంది. గృహములో శుభకార్యాలు, విందు, వినోదాలు, బంధువుల రాక, అన్నదమ్ముల కొరకై ధనవ్యయము, మృదువైన వాతావరణము కుటుంబంలో బంధువుల సందడి వలన.

**రెండవ వారం:** పనులయందు అలసట, శరీరబాధ, బంధుమిత్రులతో, సాధుజనముతో అకారణ విరోధములు, వ్యవహార సంబంధమైన దిగులు, మనస్పర్థలు, దూరప్రాంతమునకు వెళ్లాల్సి వస్తుంది. జగడాలు, చెడ్డవారితో సహవాసం, ఆకస్మిక ధనలాభం, శుభకార్యములు, వివాహాది అంశాల గురించి చర్చలు, రాకపోకలు స్నేహితులు, బంధువులు, ముఖ్యమైన అంశాల గురించి మాటలు, మీ ఆలోచనలు ఒక కొలిక్కి రాకపోవటము.

**మూడవ వారం:** నూతన ఉత్సాహంతో పనులు ప్రారంభిస్తారు. కోపం, అసహనం ఇతరులపై ఆధిపత్యం, శరీరక బాధలు, ఆయుధాలతో, పదునైన వస్తువులతో జాగ్రత్తలు వహించాలి. స్వయం కృషితో ధన సంపాదన, తరచు ఆలోచనలు మార్చుకోవటము, విదేశీ ప్రయాణాలకై బంధుమిత్రుల సహకారము, చాలా దర్పంగా, రాజఠీవిగా వుంటారు. వారం చివరలో ముఖ్యమైన పనులు, ఆలోచనలు ప్రయాణాలు వాయిదా వేయుట, ఆరోగ్యపరంగా జాగ్రత్తగా వుండుట మేలు.

**నాలుగవ వారం:** పోటీ పరీక్షలు, ఋణాలు తీర్చటం, తండ్రి ఆరోగ్యముకై, శుభకార్యాల నిమిత్తం, అధిక వ్యయము, వృత్తిపరమైన ప్రయాణాలు, నూతన వ్యక్తుల పరిచయము, అశాంతి చికాకులుంటాయి. సొంత వారితో ఎడబాటు, స్వజనముతో వైరములు, ప్రయాసతో కూడిన పనులు, వేళను అతిక్రమించి భోజనములు, కోపముగా, అసహనంగా వుంటారు. వ్యయము, స్థానచలనం, ఇంట్లో సమస్యలు, ప్రమాదాలకు దూరంగా వుండాలి.

## శ్రావణ మాసము (15.08.2015 - 13.09.2015)

**మొదటి వారం:** తోబుట్టువుల సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమాల్లో ధనము ఖర్చు పెట్టాల్సి వస్తుంది. స్త్రీల, తల్లి వలన ధనము వస్తుంది. వాతావరణము మృదువుగా వుంటుంది. మేనమామలు,



చిన్ననాటి మిత్రులు కలిసే అవకాశాలున్నాయి. శరీర ఆకర్షణ పెరుగుతుంది. స్వయం కృషితో సంపాదన, ఆకస్మిక లాభాలు, పోటీల్లో నెగ్గటం ద్వారా లేదా తండ్రి ద్వారా ధనము అందుబాటు అవుతుంది. చిన్న చిన్న ప్రయాణాల్లో ముఖ్యమైన డాక్యుమెంట్స్, కాగితాలు పోయే అవకాశాలున్నాయి.

**రెండవ వారం:** తెలివి, అందానికి సంబంధించిన పోటీల్లో స్త్రీలకు గెలుపొందే సమయము, వాని ద్వారా ప్రైజ్ రూపంలో ధనము, పేరు, ప్రఖ్యాతలు, స్థానచలనము లేదా గృహము మారే అవకాశాలు, కంటికి సంబంధించిన ఇబ్బందులు, కుటుంబంలో వ్యక్తుల మధ్య చికాకులు, సంఘర్షణ, పరుషపదజాలము, తండ్రి లేదా తోబుట్టువుల ద్వారా ధనాదాయము, ఖర్చులు ఇష్టమైన వ్యక్తుల్ని కలుసుకుంటారు. విందు, వినోదాలు, స్త్రీలకి అభివృద్ధి సమయము.

**మూడవ వారం:** ప్రారంభములో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు వాయిదా వేయటము చాలా అవసరము. అజీర్ణము, చిన్న చిన్న స్వల్ప అనారోగ్యాలు, అధిక శ్రమ వలన అలసట, త్రిప్పుట, చికాకులుంటాయి. కోపం, అసహనం వలన తొందరపాటు నిర్ణయాలు, మనసుని నియంత్రించుకోవాల్సిన సమయము, ఉన్నత విద్య వలన స్కాలర్‌షిప్స్ వుంటాయి. విద్యార్థులకి విద్యాపరమైన నూతన ఆలోచనలు, తరచూ శిరోవేదన, వృత్తులయందు అనిశ్చిత భావన.

**నాలుగవ వారం:** కుటుంబంలో తల్లి లేదా సంతానము వల్ల ఆకస్మిక లాభాలు, ఒక వార్త విస్మయాన్నిస్తుంది. దేహానికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. మనసులో కోరికలు తీరే సమయము, చిరకాలంగా ఎదురుచూసిన పోటీల్లో అనూహ్యమైన గెలుపు, ప్రత్యేకమైన హోదా, విద్యార్థులకు ఆశించిన చోట ఉన్నత విద్యలో ప్రవేశాలు, స్కాలర్‌షిప్స్, గవర్నమెంటు సొమ్ము, చిన్ననాటి మిత్రులు ఉపయోగపడతారు.

## భాద్రపద మాసము (14.09.2015 నుండి 12.10.2015)

**మొదటి వారం:** దగ్గర ప్రయాణాలలో చిన్ననాటి మిత్రులని లేదా కనిష్ట సోదరులని కలిసి ఖర్చు చేస్తారు. విదేశీ మిత్రుల సహకారం వుంటుంది. శరీరారోగ్యము బాగుంటుంది. మనస్సు ఉల్లాసంగా వుంటుంది. ధనప్రాప్తి, సంతానసౌఖ్యము, కార్యానుకూలత, కుటుంబము నుండి ఎడబాటు, మరపు, మనస్తాపము కలిగే విషయాలు స్థానచలనము లేదా గృహము మారాలి అనుకుంటారు. దగ్గర ప్రయాణాల్లో మోసము చేసే వ్యక్తులు కలుస్తారు.

**రెండవ వారం:** భాగస్వామికి ప్రయాణ సూచన, ఇష్టమైన ముఖ్యుల్ని కలుస్తారు. వారితో విందు, వినోదాలలో పాల్గొంటారు. ఆరోగ్యము బాగుంటుంది. సంతానము గురించి ఆలోచిస్తారు. దేహములో కొత్త కాంతి వస్తుంది. వృత్తిపరంగా ఆదాయము, బోనస్‌లు అందుతాయి. అధికమొత్తములో కోపము, పరుషపదజాలంతో అవతలవారిని నొప్పించే అవకాశాలున్నాయి. భార్యతో, కుటుంబ సభ్యులతో అకారణ కలహాలు ఆకస్మాత్తుగా.

**మూడవ వారం:** ధైర్యసాహసాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. నిర్ణయాలు తొందరగా వుంటాయి. చిన్న ప్రయాణాలు చేస్తారు. తోబుట్టువులు, మిత్రులు సహకరిస్తారు. సంతానముతో అభిప్రాయభేధాలు, ఇష్టమైన వ్యక్తులతో ఎడబాటు, నిర్ణయాలు కలవరపెడతాయి. ముందు చూపు కొంచెం తక్కువ, కుటుంబ కలహాలు, భోజన సౌఖ్యము లేకుండుట, వృత్తిపరమైన ప్రయాణాల వలన నూతన వ్యక్తుల కలయికతో కొంచెం చికాకులు.

**నాలుగవ వారం:** ముఖ్యమైన పనుల నిమిత్తం బంధువుల ఇంట రెండుమూడు రోజులు బస చెయ్యాల్సి వస్తుంది. మాటలవల్ల కోపం, తొందరపాటు వలన చిక్కులు కొని తెచ్చుకుంటారు. త్వరగా అపార్థము చేసుకునే అవకాశాలున్నాయి. విద్యాపరంగా అవరోధాలుంటాయి. తల్లిగారు లేదా కుటుంబంలో స్త్రీలకి అనారోగ్యము వలన ఆందోళన, వైద్యులని సంప్రదించాల్సి వస్తుంది. ఉన్నత విద్యకి సరైన సమయము.



Dr. Koluganti Padmaja Rani

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015)

**మొదటి వారం:** ఆకస్మిక ధనలాభము, స్నేహితులు, సోదరుల వలన లాభము, సంతానము, ఉద్యోగము లేదా బిజినెస్ వలన లాభము, భూమి అమ్మటం వలన ధనము చేకూరుతుంది. కంటికి ఇబ్బందులు, మాట పట్టింపులు, గొడవలు, వచ్చినదంతా అధిక వ్యయం, ప్రయాణాలలో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. చెడ్డవ్యక్తులతో ఊహించని స్నేహము, మోసం చేసే వారు ఎదురవుతారు.

**రెండవ వారం:** భార్యాభర్తల మధ్య అవగాహన లోపం, కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహకారం లోపము, కంటికి, పంటికి సంబంధిత అనారోగ్యాలు, ఆర్థికపరమైన చికాకులు ఆకస్మాత్తుగా, గృహంలో మానసిక అశాంతి, విద్యాపరమైన అవరోధాలు, భూమి తగాదాలు, తల్లికి సంబంధించి, గృహ, విద్యా, వాహన పరమైన చికాకులు ఎక్కువగా వుంటాయి. స్వల్పంగా అనారోగ్యాలు, ఔషధ సేవా అవసరం అవుతాయి.

**మూడవ వారం:** విదేశాల్లో లేదా దూరప్రాంతాల్లో వున్న చిన్ననాటి స్నేహితులు కలుస్తారు. మనస్సున చికాకులు, ప్రేమ వ్యవహారాలలో అవరోధములు, సుఖము లేకుండుట, అకాల భోజనములు, ప్రయాణ విఘ్నములు, తలచిన పనులు ఆటంకాలు, నిద్రపట్టకపోవుట, వృత్తిపరంగా నూతన వ్యక్తుల కలయిక, ప్రయాణాల్లో అధికశ్రమ అదనపు బాధ్యతలు.

**నాలుగవ వారం:** మనసు ప్రశాంతంగా వుండదు. వింత వింత ఆలోచనలు, సౌందర్యారాధన, విందు, వినోదాల్లో పాల్గొనాలనుకోవటం, తోబుట్టువులు, మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు క్రీడారంగం వారికి అవకాశాలు, పనులలో ఉత్సాహం పెరుగుతుంది. స్థిరాస్తులు, వాహనాలు విక్రయాలు, శత్రువులపై విజయము, పోలీసు వారికి ప్రోత్సాహం, మాట చెలాయింపు పెరగటం, నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలుంటాయి.

## కార్తీక మాసము (12.11.2015 నుండి 11.12.2015)

**మొదటి వారం:** తండ్రిగారి నుంచి ధనము వస్తుంది. మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. నూతన ఆదాయానికి ప్రయత్నాలు, ప్రయాణాల్లో వాహనాలు నడపడంలో ఇబ్బందులు, పోటీలో విజయావకాశాలు, చుట్టప్రక్కల వారితో అభిప్రాయబేధాలు, మాటలు చాలా పరుషము. పనులలో వేగం, అనవసరకోపము, వృత్తిలో తాత్కాలిక అభివృద్ధి, తద్వారా అధనపు ఆదాయము, వారసత్వపు ఆస్తుల అమ్మకానికి ఆలోచనలు. విద్యకు అవరోధాలు ప్రయాణాలలో కొత్త ఆటంకాలు.

**రెండవ వారం:** ప్రేమికుల మధ్య ఎడబాటు, పిల్లల అభివృద్ధిలో ఆటంకాలు, దూర ప్రాంతాలకి ప్రయాణాలు, పిల్లల చదువు రీత్యా నూతన ఆలోచనలకు శ్రీకారం, సంతానానికి సంబంధిత ఆందోళనలు, నిరాశ కష్టనష్టములు, ప్రారంభములో ముఖ్యమైన కార్యక్రమాలు, పనులు, ప్రయాణాలు వాయిదా. అధికశ్రమ వలన స్వల్ప అనారోగ్యము, ధనమునకు సంబంధించిన ఆలోచనలు, చేస్తున్న పనులలో అనుకోని ప్రతికూలతల వల్ల స్థిబ్ధత.

**మూడవ వారం:** తల్లి లేదా సంతానము వలన అభివృద్ధి. లాభము, ఒక వార్త ఆలోచింపజేస్తుంది. కుటుంబంకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తిపరమైన ఇబ్బందులు, గొడవలున్నప్పటికీ ఆదాయము బాగుంటుంది. గృహములో స్త్రీలకు సంబంధిత అంశాల్లో వైద్యులని సంప్రదించి ఔషధులు వాడాల్సిన పరిస్థితి కొంచెం, సంతానానికి వృత్తి వచ్చే అవకాశాలు, క్రీడాకారులకి మంచి సమయము.



**నాలుగవ వారం:** ఖరీదైన వాహనాలు, తల్లికి, స్త్రీలకు బహుమానాలు, చిన్ననాటి మిత్రుల ద్వారా మంచి వార్తలు. విద్యార్థులకు విద్యాపరంగా అభివృద్ధి, దగ్గర ప్రయాణాలు, వానిలో అవసరమైన ముఖ్యమైన వస్తువులు మోసగాళ్ల వలన పోగొట్టుకోవటం, ఆలోచనలు స్థిరంగా లేకపోవటం, సంతానం వలన ప్రోత్సాహం, అభిప్రాయ బేధాలు, స్పర్ధలు.

## మార్గశిర మాసము (12.12.2015 నుండి 10.01.2016)

**మొదటి వారం:** ఆరోగ్యపరంగా తండ్రిగారు మెరుగ్గా వుంటారు. ప్రేమికుల నడుమ ఎడబాటు, అభిప్రాయ బేధాలు, విద్యార్థులకి జ్ఞాపకశక్తి మెరుగుపర్చుకోవాల్సిన సమయం, భాగస్వాముల నడుమ ఒక నిర్ణయమునకు సమయము. కంప్యూటర్స్, డాక్టర్స్, ఆర్కిటెక్చర్‌లకు బాగుంటుంది. పోటీ పరీక్షలకి యోచన. వారాంతరములో అతి ముఖ్యమైన పనులు వాయిదా వేయటం అవసరం. స్త్రీల వలన లాభదాయకంగా వుండే కాలము కుటుంబంలో.

**రెండవ వారం:** శరీరారోగ్యము పొందుతారు. తండ్రిగారు చెప్పినట్లు వినును. లేదా ఆస్తి సంక్రమించును. ప్రయత్న కార్య విజయము, బంధువుల యందు ప్రేమ, అనురాగము, రుణాలు ఫలిస్తాయి. న్యాయవాదులకు గాని, వైద్యులను గాని సంప్రదిస్తారు. ముఖ్యమైన అంశాల్లో న్యాయవాదుల సహాతో ఊరట పొందుతారు. శత్రు, రోగముల నుంచి రుణముల నుంచి విముక్తి. సోదరులకు సంబంధించి పోటీ పరీక్షలలో విజయము.

**మూడవ వారం:** నిరుద్యోగులైన తోబుట్టువులకు వృత్తి ఏర్పడే సూచన. భాగస్వామి వృత్తిపరంగా అధికార హోదాలో దూరప్రాంతానికి వెళ్లే యోచన. గుప్తదానాలు, విరాళాలు, ఆశ్రమాలకు లేదా హాస్పిటల్స్ కట్టడానికి ఇచ్చే అవకాశాలు. మానసిక ప్రశాంతత లోపము, బంధువుల ఇంట రెండు రోజులు బస చేయుట, ఆరోగ్యపరంగా అధిక శ్రమవల్ల త్రిపుట్ట, అలసట, పోటీ పరీక్షలలో నెగ్గి గవర్నమెంటు వృత్తి ఏర్పడే అవకాశాలున్నాయి.

**నాలుగవ వారం:** దగ్గర ప్రయాణాల ద్వారా దేవాలయ, పుణ్యక్షేత్ర సందర్శన, ప్రయాణాల్లో జాగ్రత్త వహించాల్సిన సమయం, విలువైన వస్తువులు కోల్పోయే ఛాన్స్, పనులలో ఊహించని ఆటంకాలు, విద్య, వాహనం, గృహం, తల్లి, వ్యవసాయములలో ఆశాజనకంగా వుండే పరిస్థితి కొంచెం తక్కువ. భాగస్వాములు, భార్యాభర్తల నడుమ అకారణ సలహాలు గృహములో నిత్యము చికాకుఉ, స్పర్ధలు, ఇంట్లో శాంతి తగ్గుతుంది. చిట్స్, ఇన్సూరెన్స్ వలన స్థిరాస్తులపై ఆదాయం లభ్యము.

**పరిహారం:** సంకటనాశన గణేష స్తోత్రం పారాయణం, ప్రతిరోజు సూర్య నమస్కారం, ఆదివారం నియమంగా ఉండుట, ఆదిత్య హృదయం పారాయణం, దగ్గరలో ఉన్న సూర్య లేదా రామాలయములను సందర్శించుట, 4 మంగళ వారములు హనుమాన్ ఆలయంలో 108 తమల పాకులతో అర్చన,గోవులకు సేవచేయుట, రక్షించుట తండ్రి సమానులైన వారికి గౌరవించుట. లగ్న, చతుర్థస్థానాల్లో, కుజగ్రహ సంచారసమయమున, సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకము, హనుమంతునికి ఆకుపూజలు, వడమాల వేయుట మంచిది.

**గమనిక:** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

Dr. Edupuganti Padmaja Rani



# సింహరాశి : మఖ 1,2,3,4 పాదములు పుబ్బ 1,2,3,4 పాదములు ఉ.ఫ 1 పాదము

ఆదాయం 08 - వ్యయం 14 రాజపూజ్యం 01 - అవమానం 05



## సింహ రాశి - నెలవారీ ఫలితములు

### పుష్యమాసము (23.12.2014 నుండి 20.01.2015)

**మొదటి వారం:** విద్యార్ధులకి దూరప్రాంతములో విద్యా అవకాశములు, వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెంచుకునే ప్రయత్నాలు, కొత్త విద్యలు నేర్చుకుంటారు దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు ధన నష్టము కలిగించే వార్తలు వింటారు. ఇన్సూరెన్స్, బిల్స్ ద్వారా ఆదాయము లభిస్తుంది. పిల్లలు ఆర్ధికంగా సహకరిస్తారు.

**రెండవ వారం:** జీవిత భాగస్వామికి వున్న సమస్యలు పరిష్కారము, వృత్తిలో దూరప్రయాణాలు వృత్తిలో ఆకస్మిక మార్పులు, ఇరుగుపొరుగు దగ్గర బంధువులతో విరోధాలు, కంటికి సంబంధించిన ఇబ్బందులు, వైద్యులను సంప్రదించుట, పిల్లల సహకారములో సమస్యలు పరిష్కారాలు శస్త్రచికిత్సలు.

**మూడవ వారం:** భాగస్థులతో విబేధాలు, ఋణాలు తీర్చే ప్రయత్నము, స్థిరాస్థులు తాకట్టు పెట్టి ధనమును ఋణముగా తేవటము, సంతానము ఉన్నత విద్యకై ధనము ఖర్చు పెట్టటం కుటుంబ సభ్యులనుంచి వ్యతిరేకత, మనశ్శాంతి లేకుండుట, ఆధ్యాత్మిక కేంద్ర సందర్శన.

**నాలుగవ వారం:** ప్రయణాల్లో విలువైన వస్తువులు పోవటం, వాహనాల వలన ఇబ్బందులు, ప్రభుత్వ అధికారుల నుండి చికాకులు, ఋణ దాతల నుండి ఒత్తిడి అనవసర ప్రయాణాల్లో కాలము వృధా చేయటము, పిల్లల యోగక్షేమాలు తెల్సుకోవటం, మంచి కార్యక్రమాలకి ధనసహాయం.

### మాఘమాసము (21.01.2015 నుండి 18.02.2015)

**మొదటి వారం:** భార్యభర్తల విబేధాలు తాత్కాలిక ఎడబాటు, స్త్రీల వలన చికాకులు, పౌరుష పదజాలము, ఇతరులను దూషించటం, తండ్రిగారితో విబేధాలు, వైద్యులను సంప్రదించటం, మానసిక ఆశాంతికి లోనవ్వటం, విసుగుట.

**రెండవ వారం:** దూరప్రాంతములో వున్న బంధువులను కలుసుకుంటారు, కుటుంబ సభ్యుల మధ్య విబేధాలు, కోర్టు సమస్యలు, వృధాప్రయాణాలు ఖర్చులు, తల్లి తరపు బంధువుల నుండి సహకారము, ఆకస్మిక లాభము, అధికారులతో వేధింపులు, వృత్తిలో సమస్యలు, బాధలు.

**మూడవ వారం:** కుటుంబ ఖర్చులు విపరీతంగా పెరగటం, ఋణ ప్రయత్నాలు ఫలించటం, వైద్య సంబంధమైన ఖర్చులు, స్త్రీలతో విబేధాలు, పిల్లలభివృద్ధికి కృషి, రాజకీయ నాయకులకి వ్యతిరేకత, విమర్శలు అనవసర పనులలో కాలము వృధా త్రిప్పుట, అలసట,

**నాలుగవ వారం:** జీవిత భాగస్వామి ఆధిపత్య ధోరణి ఋణాలు తీర్చే ప్రయత్నాలు చేస్తారు. ఒక వ్యక్తితో పరచయము వలన మీ పేరు ప్రతిష్టలకి భంగము, కుటుంబ సభ్యులతో నిరసన దూర ప్రాంత రక్తసంబంధములు, ఆత్మీయుల కలయిక పిల్లల వలన శుభవార్తలు.

### ఫాల్గుణ మాసము (19.02.2015 నుండి 20.03.2015)

**మొదటి వారం:** స్థిరాస్తులపై పెట్టుబడులు ఇష్టమైన వ్యక్తులు దూరము అవుతారు. కోర్టు సమస్యలు చికాకు పెడతాయి. వృత్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుండవు.న కుటుంబంలో అనవసర వ్యక్తుల జోక్యము వుంటుంది. ఆధ్యాత్మిక కేంద్రాలు, మంచి సేవా కార్యక్రమాలు గుప్త విరాళాలు వుంటాయి.



**రెండవ వారం:** విద్యార్ధులు చదువులో వెనుకంజ ఋణదాతల ఒత్తిడి అధికారుల వేధింపు, జీవిత భాగస్వామికి మనస్పర్ధలుంటాయి. దూరప్రాంత ప్రయాణాలుంటాయి. అనవసర వ్యక్తులని నమ్మి మోసము కంటి అనారోగ్యాలు, అభివృద్ధికి ఆటంకాలు మానసిక అశాంతి, సహనము కోల్పోవటము! ఉత్సాహము నశించటము.

**మూడవ వారం:** కుటుంబ ఖర్చులు పెరగటము వేళకు సరైన ఆహారము లేకుండుట, బంధువులతో విరోధాలు, ఆత్మీయులు దూరము కావటము, వాహనాల వలన ఇబ్బందులు, ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శనాలు, స్త్రీలకి అనారోగ్యము, వారికి కుటుంబ సమస్యలు పెరగటము, స్త్రీలకి నిందలు రావటం, విమర్శలు ఎదుర్కొవటమ.

**నాలుగవ వారం:** వారం ప్రారంభములో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా, ప్రయాణాల్లో జాగ్రత్త అవసరము, విలువైన వస్తువులు చేత అవకాశములున్నాయి. అనవసర వ్యక్తుల పరిచయము వలన పేరు ప్రతిష్టలకి భంగము వస్తుంది. తల్లి ఆరోగ్యము పై శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది.

### చైత్రమాసము (21.03.2015 నుండి 18.04.2015)

**మొదటి వారం:** ప్రారంభంలోనే ప్రతిముఖ్యమైన పని వాయిదా వేయటం, ప్రయాణాలు చేయటంలో జాగ్రత్తలు, వాహనాలు నడుపుటలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవటం చాలా అవసరం. అనవసర ప్రయాణాల వలన కాలయాపన, ఆటంకాలు, ఆరోగ్యపరమైన చికాకులుంటాయి. వృత్తిలో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొనే స్థితి ఉండవచ్చు. ఎలక్షన్స్‌లో విజయావకాశాలు, మంచికి వెడితే చెడు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. జాగ్రత్తగా వుండాలి.

**రెండవ వారం:** వృత్తిలో అనుకోని చికాకులు, అనుకోని ప్రయాణాలు, తండ్రిగారికి సంబంధిత ఇబ్బందులఋ, ఆయన రుణాలు, ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము. విద్యార్థుల రుణయత్నాలు ఫలిస్తాయి. బంధువులు, స్నేహితులలో విరోధాలు, అవగాహనారాహిత్యము, పట్టుదల, కోపము పెరుగుతుంది. మాటల వలన అనుకోని విరోధాలు సంతానము లేదా తల్లి గారి వలన లాభము, ఒక వార్త విస్మయాన్ని కలిగిస్తుంది. వారాంతరంలో మనసు చికాకుగా వుంటుంది.

**మూడవ వారం:** ఖర్చులు పెరుగుతాయి. జీవిత భాగస్వామికి ఖర్చు, భాగస్వాములతో సెటిల్‌మెంట్, స్థిరాస్తులు కొనడానికి ప్రయత్నాలు, దూరప్రాంత ప్రయాణానికి అవకాశాలు, కుటుంబ సమస్యలు, అవగాహన లోపాలు, దగ్గర ప్రయాణాలలో మీకన్న చిన్న తోబట్టువులను లేదా స్నేహితులని కలిసి ముచ్చటిస్తారు. ప్రయాణ సమయంలో అప్రమత్తంగా వుండాలి. విలువైన వస్తువుల విషయంలో మోసగాళ్లు పరిచయం అవుతారు.

**నాలుగవ వారం:** వృత్తిపరంగా హెూదాగల స్త్రీ, విద్యావంతురాలితో పరిచయం, ఇష్టమైన వ్యక్తుల్ని కలుసుకుంటారు. విందు, వినోదాలు, స్త్రీ సంతానమునకు అభివృద్ధి, మీరు చేసే వృత్తిలో అధిక శ్రమ, అదనపు బాధ్యతలు, అధికారులతో విమర్శలు, చికాకులు, అనుకోని పనిష్మెంట్స్, ఆకస్మిక ప్రయాణాలు, కుటుంబమునకు సంబంధించిన అధిక వ్యయాలు వుంటాయి. చిట్స్, ఇన్సూరెన్స్ ధనము అందుబాటు, భాగస్వామి వలన ధనం సర్దుబాటు.

### వైశాఖమాసము (19.04.2015 నుండి 18.05.2015)

**మొదటి వారం:** తండ్రికి పౌరుషం పట్టుదల పెరిగే సమయము. ఆద్యాత్మిక కేంద్రాలు సందర్శన, పెద్దవారిని సంఘంలో రాజకీయ నాయకులని కలవటం, పుణ్యక్షేత్ర సందర్శన, పనులు అవుతాయి. ఆలోచనలు బాగుంటాయి. సహాయము చేసే తత్వము వుంటుంది. తండ్రిగారి ఆదాయం అభివృద్ధి, కుటుంబానికి అవసరమైన వస్తువులు అమర్చుట, విద్యార్థుల రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావాల్సిన సమాచారము సరైన సమయానికి అందక ఇబ్బందులు.

**రెండవ వారం:** తల్లికి సంబంధించిన వైద్య పరీక్షలు, గృహ నిర్మాణము, వాహనము, ప్రాథమిక విద్యలో ఆటంకాలు, అన్నదమ్ములతో ఒక నిర్ణయానికి రావటం, వృత్తిరీత్యా బంధువుల ఇంట బస,

Dr. Edupuganti Padmaja Rani

నిద్రలేమి, ఉన్నత విద్య రీత్యా దూరప్రాంత ప్రయాణాలు, తండ్రి గారి సహకారము పెరుగుతంది. గతంలో మనస్పర్ధలు సోదరులతో, మిత్రులతో తొలగిపోతాయి. వారి అభివృద్ధికి సహకరిస్తారు.

మూడవ వారం: వృత్తిపరమైన అభివృద్ధి, హెూదా, గౌరవము, కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. కంప్యూటర్ ఆర్కిటెక్చర్, మెడికల్ రంగాల వారికి ఆదరణ, సోదరి వల్ల లాభాలు, విదేశాలలో వున్న మిత్రులు ఆర్ధికంగా సహాయపడతారు. తండ్రి గారి సహకారము అధికంగా వుంటుంది. విద్యార్థులకి పోటీ పరీక్షలలో విజయము, వృత్తిపరంగా అభివృద్ధిలో ఆదాయం పెంపు.

**నాలుగవ** వారం: మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ రంగాల వారికి వృత్తిలో గుర్తింపు, హెూదా పెరుగుతాయి. స్త్రీలు విలువైన ఆభరణాలు సేకరిస్తారు. శుభకార్యాలు జరుగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు. తండ్రి నుంచి వారసత్వపు సంపద లభించుట లేదా తండ్రి గారి మాటలు పాటించి ముందుకి వెళ్లే నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది.

## జ్యేష్టమాసము (19.05.2015 నుండి 16.06.2015)

**మొదటి వారం:** ఒకేసారి రెండు, మూడు ఉద్యోగాలు రావటంతో నిరుద్యోగులు ఏది ఎన్నుకోవాలో తాము సందిగ్ధ పరిస్థితిలో వుంటారు. వృత్తిలో వున్న వారికి ప్రమోషన్స్ హెూదా, గౌరవాలు పెరుగుట, స్త్రీలలో నిరుద్యోగులకు మంచి వృత్తి ఎన్నుకునే సమయం. పోటీ పరీక్షలలో విజయము, ఇంటర్వ్యూలలో నెగ్గుతారు. మెడిసిన్, లీగల్, ఇంజినీరింగ్ మొదలైన వానిలో చక్కని అవకాశాలు.

**రెండవ వారం:** విద్యార్థులకి ప్రతిష్టాత్మక కళాశాలలో సీట్లు లభ్యము. కోరుకున్న బ్రాంచి వచ్చే సూచనలున్నాయి. అయినప్పటికీ అర్ధాష్టమ శని ప్రభావము వలన కొంత జాప్యం అశాంతి వుంటాయి. ప్రభుత్వోద్యోగులను ట్రాన్స్‌ఫర్‌లు కోరిన చోటికి బదిలీలు, బోనస్‌లు అందే అవకాశం. వృత్తిలో అదనపు ఆదాయం లభ్యం. తెలివైన వ్యక్తులు పరిచయము.

**మూడవ వారం:** తోబుట్టువులకి విదేశీయానమునకు అవకాశం, ప్రతిష్టాత్మకమైన కళాశాలలో సీటుతోపాటు మంచి నివాసము దొరుకుతుంది. విద్యార్థులకి స్థానచలనము లేదా గృహము మారే అవకాశాలున్నాయి. ఉద్యోగస్థులకి అధికారుల ప్రశంసలు, ఆదరణలుంటాయి. వృత్తిలో అభివృద్ధితోపాటు ప్రోత్సాహము కూడా లభిస్తుంది. జీవిత భాగస్వామి స్థానచలనం.

**నాలుగవ వారం:** వారం మధ్యలో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. విపరీతమైన శ్రమ వల్ల, ఒత్తిడి వలన స్వల్పంగా ఆరోగ్య భంగాలుంటాయి. వృత్తిలో మానసికంగా చికాకులుంటాయి. వృత్తిపరమైన ప్రయాణాలు వారంతరంలో వుండుట వలన తెలివైన మేధావియైన వ్యక్తుల పరిచయాలు, అనుకోని ఆటంకాలు, వృత్తి చికాకులు అధికము. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,

## అధిక ఆషాఢమాసము (17.06.2015 నుండి 16.07.2015)

**మొదటి వారం:** తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహం లభిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం పెరగటం, సంఘంలోని వ్యక్తులతో సమస్యల పరిష్కారాలు, కుటుంబంలోని వారికి ఉద్యోగావకాశాలు, అధికారుల అనుకూలత, సంతానం వలన, పదవీహెూదా వలన, వృత్తిలో ఆశించిన అభివృద్ధి వలన ఆనందము, శరీర ధారుఢ్యము పెరుగును. జిమ్ములు మొదలైన వానికి వెళ్లి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

**రెండవ వారం:** సోదరిలకొరకు చిన్ననాటి మిత్రుల కొరకు ధనవ్యయము చేస్తారు. వారికి విదేశాలలో ఉన్నత విద్యకు అవకాశము లేదా విదేశీ సంబంధములు రావటం, వివాహాని నిర్ణయాలు తీసుకొనుటకు అనుకూల సమయం, కుటుంబ వాతావరణం ప్రోత్సాహకరంగా వుంటుంది. బంధువుల రాకతో సందడిగా వుంటుంది. శుభకార్యాల నిమిత్తము ధనవ్యయముంటుంది. తల్లి లేదా గృహములోని స్త్రీల సహకారము.



**మూడవ వారం:** ఇష్టమైన వ్యక్తులని కలవటం, వారికి విందు, వినోదాలకై ఖర్చు పెట్టడం, అనవసరానికి మించిన వ్యయము, వృత్తిపరంగా విదేశీ అవకాశాలు, ఉన్నత వ్యక్తులతో, మేధావులతో పరిచయాలు, వారాంతరములో విదేశీ ప్రయాణాలు, భాగస్వామి లేదా వారి తరపు వారితో సహకారము, ఉన్నత విద్యకై చేయు ప్రయత్నాలు కుటుంబంలోని వారికి ఫలిస్తాయి. వ్యసనాలకి అవకాశమున్నది.

**నాలుగవ వారం:** వారం ప్రారంభములో ముఖ్యమైన పనులు తాత్కాలికంగా వాయిదా వేయాలి. అనవసర ప్రయాణాలు, అలసట, వృత్తిపరంగా అధికశ్రమతో త్రిప్పుట, స్వల్ప జీర్ణ సంబంధ అనారోగ్యాలు, చేయు వృత్తికి సంబంధిత నూతన స్త్రీలు పరిచయము అవుతారు. కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగము రావటము, ఆనందకర వాతావరణము.

## నిజ ఆషాఢమాసము (17.07.2015 నుండి 14.08.2015)

**మొదటి వారం:** ఆరోగ్యము బాగుంటుంది. తల్లి దండ్రులకి సంబంధించిన ఆస్తి వ్యవహారాలు అభివృద్ధి, ఉన్నత విద్యావంతురాలు, మేధావి అయిన స్త్రీ అధికారిగా పరిచయమవుతుంది. గవర్నమెంటు బకాయిలు చెల్లిస్తారు. తండ్రిగారి ఆరోగ్య విషయములో శ్రద్ధ వుంటుంది. ఆకస్మిక వార్తలు వింటారు. వైద్యున్ని సంప్రదిస్తారు. పోలీస్ అపార్టమెంట్‌లో నూతన అవకాశాలుంటాయి నిరుద్యోగులకి.

**రెండవ వారం:** కుటుంబ అవసరాలకి విలువైన గృహెూపకరణాలు కొనాల్సి వస్తుంది. విద్యార్థులకి సంబంధిత వస్తువులు, ఎలక్ట్రానిక్స్ పరికరాలు, వ్యక్తిగత ఖర్చులు పెరుగుతాయి. కంటికి సంబంధిత ఇబ్బందులు కలవర పెడతాయి. చిన్న చిన్న ప్రయాణాల్లో కనిష్ట, సోదర సోదరీలను కలుస్తారు. మనసు విప్పి మాట్లాడుకుంటారు. పోటీల్లో విజయం, సంతానార్థులు జాగ్రత్త.

**మూడవ వారం:** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, అన్నదమ్ములకి ఆర్థికపరంగా డిపాజిట్‌లు చేస్తుంటారు. శత్రువులపై కేసులు వేస్తారు. భూమి అభివృద్ధికి కృషి చేస్తారు. గవర్నమెంటు వారికి బకాయిలు చెల్లిస్తారు. పిల్లల ఆదాయం ఎలక్ట్రానిక్స్ పరికరాలు, గృహ అవసరాలకు బాగానే ధనవ్యయముంటుంది. మీ ప్రవర్తన అపార్ధాలకు దారితీస్తుంది.

**నాలుగవ వారం:** గుప్తరోగాలు బయటపడే అవకాశాలు, విచిత్రమైన వార్త కలవరపెడుతుంది. వింత ధనము వచ్చినా నిరుపయోగంగా ఖర్చు, వ్యసనాలకి ఆలోచనలుంటాయి. మంత్రశాస్త్రము లాంటి విద్యలపై ఆసక్తి, కుటుంబపరమైన గొడవలు అధికము. ఖర్చులు, గొడవలు, మాట పట్టింపులు, అపార్ధాలతో, వృత్తిపరమైన ప్రయాణాలు, నూతన వస్తువుల జాప్యము.

## శ్రావణ మాసము (15.08.2015 నుండి 13.09.2015 )

**మొదటి వారం:** మీ ఆలోచనలు వలన చేసే వారు అపార్ధము. ధనం మంచినీరులా ఖర్చు. వ్యసనాలపై ఆసక్తి. మీ ప్రవర్తన వలన చెడ్డపేరు. స్నేహితులకై చాలా బహుమానాలు ఇవ్వటం, ఉన్నత విద్యలో కుటుంబ సభ్యులకి సీటు లభించి విదేశీ యానముకై ఆలోచనలు, వృత్తిపరమైన అలసట, ఖర్చులు, మనశ్శాంతి లేకుండా చేస్తాయి. మంచికి వెళ్లినా చెడు ఎదురవుతుంది.

**రెండవ వారం:** లేనిపోని నిందలు, కొలిగ్స్‌తో అకారణ సలహాలు, వృత్తిపరంగా అదనపు బాధ్యతలు, శ్రమ, ఆదాయానికి సమానంగా ఖర్చులుంటాయి. సంతానంతో ఆలోచనల్లో విబేధాలు, తోబుట్టువులకై ఖర్చు, చిన్ననాటి మిత్రులు విదేశాల నుండి పంపే వార్తమానం రావటంలో జాప్యము, దాని వలన ఇబ్బందులు, అపార్ధాలకి అవకాశాలుంటాయి. స్థానచలనము లేదా గృహము మారే ఆలోచనలు.

**మూడవ వారం:** కుటుంబ సభ్యుల ప్రవర్తన, లేదా వారు దూరం కావటం, కన్నుముక్కు గొంతు సంబంధ వ్యాధుల వల్ల చికాకులుంటాయి. ఇన్సూరెన్స్ ధనం వచ్చే అవకాశాలున్నాయి. దూరప్రాంత ప్రవేశ సందర్శనలు, గుప్తదానాలు, విరాళాలు సేకరణ, ఆరోగ్యంపై అనవసర భ్రాంతులు, దాంపత్య జీవితంపై విరక్తిగా వారం మధ్యలో వుంటాయి. అనవసర వ్యక్తులు జోక్యం చికాకునిస్తుంది. ౖతల

**నాలుగవ వారం:** కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం మనసుని కష్టము కలిగిస్తుంది. అయినా ధైర్యంగా పరిస్థితులని ఎదుర్కొంటారు. విదేశాలలో ఉన్నత విద్య లేదా పీహెచ్‌డీ వంటి వాటికి సీటు రావటం వుంటుంది. విదేశీయానము తల్లి లేదా తండ్రికి సంబంధించి వైద్యపరమైన ఖర్చులుంటాయి. నిల్వ ధనము వుంటుంది.



Dr. Edupuganti Padma ja Rani

## భాద్రపద మాసము (14.09.2015 నుండి 12.10.2015)

**మొదటి వారం:** నాయకత్వలక్షణాలు, హుందాతనము పెరుగుతాయి. ఉన్నత విద్యలో మంచి ఫలితాలు వస్తాయి. చూసేవారికి మీ ప్రవర్తన అంగభంగముగా కనపడినా మీలో ఆత్మవిశ్వాసము అధికమవుతుంది. కుటుంబంలో అనవసర ఖర్చులు పెరుగుతాయి. భాగస్వామితో ఎడబాటు వృత్తిపరంగా, భాగస్తులు మోసగించే అవకాశాలున్నాయి. భార్యాభర్తల మధ్య విబేధాలు, చిన్న ప్రయాణాలు చేస్తారు.

**రెండవ వారం:** గృహమార్పు లేదా స్థానచలనము, విదేశీ ప్రయాణాలకి అవకాశాలుంటాయి. ప్రారంభములో మాటల్లో పరుషపదజాలము వలన లేనిపోని చిక్కులు కుటుంబపరముగా నూతన ఉత్సాహంతో పనులు ప్రారంభిస్తారు. కోపం, అసహనం, ఇతరులపై ఆధిపత్యం, ఆయుధాలు, పదునైన వస్తువులు ఉపయోగించేటప్పుడు వీలయినంత జాగ్రత్తలు వ్యసనాలకై ఆసక్తి.

**మూడవ వారం:** దగ్గర బంధువులతో విరోధము, వాక్కు వలన ఇబ్బందులు, గుప్త వ్యాధులకై ఔషదసేవలు, రహస్య విద్యలు మంత్రశాస్త్రము, జ్యోతిష్యము నేర్చుకునే తలంపులుంటాయి. మన: క్లేశాలు, వ్యక్తిగత లేదా కుటుంబపరమైన ఖర్చులు విమర్శలకి దారితీస్తుంది. మంచి వెళ్లినా చెడుకి ఎదురయ్యే అవకాశాలు, గృహములో మానసిక అంశాలు కంటికి సంబంధించి అనారోగ్యాలు రాకుండా జాగ్రత్తగా వుండాలి.

**నాలుగవ వారం:** విదేశీ ధనము లేదా వస్తువులతో కుటుంబములో క్రొత్త వాతావరణము, మేధావి, కోపిష్టి అయిన వ్యక్తులు వృత్తిలో తారసపడతారు. ఎదుటివారిని సరిగా అర్ధము చేసుకోకుండా నిందిస్తారు. ఉపాధ్యాయులకు, జ్యోతిష్కులకు, న్యాయవాదులకు, పోలీస్ రంగము వారికి అనుకూలమైన సమయము ఆదాయపరంగా అభివృద్ధి రంగాల వారికి.

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015)

**మొదటి వారం:** కుటుంబములో శుభకార్యాలకి సంబంధించి ఆలోచనలు సాగుతాయి. కుటుంబంలో ఒకరికి సంబంధము దగ్గర దాకా వచ్చి ఆగే అవకాశాలున్నాయి. కుటుంబంలో ఇతరుల ప్రవేశము వారి మాటల జోక్యము వలన అనవసర గొడవలు, కుడికంటికి సంబంధిత ఇబ్బందులు స్థిరాస్తిపై అభివృద్ధికై ఆలోచనలు, తల్లిగారి ఆరోగ్యంపై శ్రద్ధ, జీవిత భాగస్వామితో ఘర్షణలు, అభిప్రాయ బేధాలు.

**రెండవ వారం:** ఇష్టమైన వ్యక్తులని కలుసుకుంటారు. వారికై విందు, వినోదాలకై ఖర్చులుంటాయి. అనవసర ధన వ్యయము ఎక్కువ. సంతానానికి ఉన్నత విద్యకి అవకాశాలు. ఇన్సూరెన్స్ లాంటి సొమ్ము అందుతుంది. ధైర్యము, సాహసము పెరుగుతాయి. మిత్రులకి సహకరిస్తారు. తోబుట్టువులతో స్పర్ధలు తొలగుతాయి. వాతావరణం మృదువుగా వుంటుంది.

**మూడవ వారం:** గత కొంతకాలంగా ఆగిన పనులు సక్రమంగా సాగుతాయి. కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. తోబుట్టువులకి వృత్తిపరమైన అవకాశాలు వస్తాయి. గవర్నమెంటు సొమ్ము వస్తుంది. పుణ్యక్షేత్ర సందర్శన, దూరప్రాంత ఆలయాలు చూసే అవకాశాలు, తండ్రిగారి ఆదాయములో అభివృద్ధి, వారి కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

**నాలుగవ వారం:** వృత్తిలో అదనపు బాధ్యతలు, శ్రమ, అపార్ధాలు, ఆదాయములో అభివృద్ధి వున్న అనవసర ఖర్చులు, వృత్తికి సంబంధిత విషయాల్లో అనవసర వ్యక్తుల జోక్యము వలన కోపము, ఉద్రేకమునకు లోనవుతారు. పంటికి, కంటికి సంబంధ ఇబ్బందులు కొంచెం కలవరపెడతాయి. సోదరుల ఆదాయములో వృద్ధి ఉంటుంది. వారాంతరములో కుటుంబంలో స్త్రీల వల్ల ఆదాయాభివృద్ధి.

## కార్తీక మాసము (12.11.2015 నుండి 11.12.2015)

**మొదటి వారం:** స్పెక్యులేషన్ షేర్స్‌లో ముందుచూపు వ్యవహరిస్తారు. ఆకస్మిక ధనలాభం కుటుంబం నుంచి, స్థిరాస్తుల నుంచి ఆదాయం ప్రోత్సాహకరంగా వున్న అనవసర వ్యయాలు కూడా అధికమే.



వ్యవసాయానికి సంబంధిత ఆలోచనలు, ఉన్నత విద్య నిమిత్తం సంతానం దూరంగా వెళ్లే అవకాశాలు అధికము, వృత్తిపరంగా స్థానచలనం.

**రెండవ వారం:** తల్లిదండ్రుల సహకారంతో సంతానాన్ని ఉన్నత విద్య నిమిత్తం విదేశాలకు పంపే యోచనలో వుంటారు. ఇతరుల వ్యవహారం చికాకుని కలిగిస్తుంది. కుటుంబంలో ఒక ముఖ్యమైన విషయంలో తోబుట్టువులతో మన:కేశము, మీకన్నా చిన్న వారైన తోబుట్టువుల ప్రవర్తనకి మీరు అసంతృప్తి కలిగిస్తుంది. ఆరోగ్యపరమైన విషయాలు శ్రద్ధ తీసుకోవాలి.

**మూడవ వారం:** వృత్తిపరమైన ప్రయాణాలు అధికంగా వుంటాయి. నూతన వ్యక్తులు పరిచయాలతో అన్యమనస్కంగా వుంటారు. మీ మాటలని ఎదుటివారు సరిగా అర్ధము చేసుకోలేరు. అపార్ధాలు, పనులలో జాప్యము, తల్లితో పేచీలు వుంటాయి. స్థిరాస్తుల అమ్మకానికి ఆలోచనలున్నా అవి త్వరగా తేలవు. వాహనాల కొనుగోలుపై ఆసక్తి వుంటుంది.

**నాలుగవ వారం:** పదవీహోదా, అదనపు బాధ్యత, తాత్కాలిక ఆదాయాభివృద్ధి, వాహనసౌఖ్యము, తోబుట్టువులకి వృత్తిపరమైన అభివృద్ధి, మనసు ప్రశాంతత తక్కువ. ఇంట్లో వారితో సఖ్యత లోపము. తల్లిగారి ఆరోగ్యము ఆదాయము, స్థిరాస్తుల అభివృద్ధిలో ఆటంకాలున్నా అన్నిటినీ అధిగించగలరు. కోపము, అసహనాన్ని తగ్గించుకోవాల్సిన సమయము.

## మార్గశిర మాసము (12.12.2015 నుండి 10.01.2016)

**మొదటి వారం:** భార్యాభర్తల మధ్య అవగాహన లోపము, పరస్పర సహకారము లోపించుట, అధిక వ్యయము, వృత్తిపరంగా అదనపు బాధ్యతలతో భాగస్వామి దూరప్రాంతానికి వెళ్లుట, తాత్కాలిక ఆదాయాభివృద్ధి, కంటికి, పంటికి అనారోగ్యాలు, సంతానానికి లేదా కుటుంబానికి సంబంధించిన వారికి అభివృద్ధి, వృత్తిలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు.

**రెండవ వారం:** ఆకస్మిక సంఘటనలు, ఆరోగ్యకరమైన చికాకులు, ప్రారంభములో కలవరపెడతాయి. వ్యక్తిగత లేదా సంతాన సంబంధ వృద్ధి, ఒక వార్త విస్మయానికి గఉరిచేస్తుంది. సంతానములో అవసరమైన అంశాల్లో విబేధాలు. తండ్రిగారి పేరు, ప్రతిష్టలు పెరుగుట. వ్యక్తిగతంగా సన్మానాలు లేదా అవార్డులు వస్తాయి. పుణ్యక్షేత్రాలు లేదా ఆలయ సందర్శనకై దూరప్రాంతాలు వెళ్లాల్సి వస్తుంది.

**మూడవ వారం:** ఇష్టమైన వ్యక్తుల మధ్య తాత్కాలిక ఎడబాటు వున్నా మరల కలుసుకుంటారు. తల్లి లేదా సంతానం వలన లాభాలు. దూరప్రాంతము లోంచి వార్త తోబుట్టువులకు సంబంధించి అందుతుంది. మీ పరుషపదజాలము వల్ల మీరే బాధపడతారు. కుటుంబంలోని వ్యవహారాలతో అనవసర వ్యక్తుల జోక్యము మీకు నిరాశను కలిగిస్తుంది.

**నాలుగవ వారం:** వృత్తిలో రావాల్సిన అభివృద్ధికి ఏదోరకంగా ఆటంకాలు ఎదురవుతాయి. అనవసరమైన బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి. తల్లికి సంబంధించిన స్థిరాస్తులు లేదా వాహనాలు అమ్మటానికి ఆలోచనలు వస్తాయి. ఖరీదైన వాహనాన్ని కొనటము లేదా గృహాన్ని అందంగా పునర్నిర్మాణ ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి. ఫలిస్తాయి.

**పరిహారం:** దగ్గరలో ఉన్న పుణ్య నదిలో స్నానము చేయుట, విష్ణు సహస్ర నామ పారాయణం, సంకట చతుర్ధి వ్రతము చేయుట, ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయం సందర్శించుట, 4 మంగళవారములు సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆవుపాలతో అభిషేకం, పేద విద్యార్ధులకు చదువుకు కావలసిన పుస్తకములు దానం చేయుట. గురు, శని, రాసు, కేతు గ్రహసంబంధ జపాలు, దానాలు, దత్తాత్రేయ, దక్షిణమూర్తి స్తోత్రము, శ్రీ సాయిబాబాకు సంబంధించిన పారాయణములు ఎంతోమేలు.

**గమనిక:** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.



Dr. Edupuganti Padmaja Rani



**కన్యారాశి :** ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

**ఆదాయం 11 - వ్యయం 05 రాజపూజ్యం 04 - అవమానం 05**

# కన్యారాశి - నెలవారీ ఫలితాలు

## పుష్యమాసము (23.12.2014 నుండి 20.01.2015)

**మొదటి వారం :** స్థిరాస్తులు, వాహనాలు, విలువైన గృహపరికరాలు కొనే ప్రయత్నాలు ఫలింపు. గృహములోని స్త్రీల మధ్య విభేదాలు, వృత్తిలో సౌకర్యాలు పెరుగుతాయి. స్పెక్యులేషన్, జూదం, రేసుల వలన నష్టాలు. విద్యార్థులకి దూరప్రాంత వున్నవిద్యావకాశాలు.

**రెండవ వారం :** నూతన ఉత్సాహంతో కొత్తకార్యక్రమాలు ప్రారంభిస్తారు. ముఖ్యమైన పనులు ఒకటి, రెండుసార్లు ప్రయత్నించాలి. ప్రేమికులు వివాహ విషయములో ఒక అంగీకారానికి వస్తారు. తండ్రి తరపు బంధువులతో విరోధాలు, వృత్తిలో అధికారులకి సహకరిస్తారు.

**మూడవ వారం :** వ్యక్తిగత తెలివితేటలకి సంబంధించిన ప్రోత్సాహము లభిస్తుంది. దూరప్రాంతములో స్త్రీలకి ఉద్యోగావకాశములు కోర్టు సమస్యలు పరిష్కారము, జీవితభాగస్వామికి దూరప్రాంతములో ఉద్యోగావకాశములు లభ్యము.

**నాలుగవ వారం :** స్నేహితులని కలుస్తారు. బంధువులతో సమస్యలు పరిష్కారము. విద్యార్థులకి ఉన్నత విద్యావకాశాలు జీవితభాగస్వామికి అనారోగ్యము. అజీర్ణసంబంధ వ్యాధులు చికాకు, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.

## మాఘమాసము (21.01.2015 నుండి 18.02.2015)

**మొదటి వారం :** నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ధననష్టము, ముఖ్యమైన స్నేహితులు బంధువులతో విరోధాలు. కోర్టుసమస్యలు ఇబ్బంది పెడతాయి. భార్యభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు. వృత్తివ్యాపాలలో చికాకులు, అడ్డంకులు.

**రెండవ వారం:** శుభకార్య ప్రయత్నాలు వాయిదాపడతాయి. వృత్తిలో ఆకస్మిక మార్పులు మనస్తాపం కలిగిస్తాయి. ఋణదాతల నుండి ఒత్తిడి, ప్రేమికుల మధ్య అవగాహనా లోపముంటుంది. ఆర్థిక నష్టము. విద్యార్థుల ఉన్నత విద్యకై ఆటంకాలు. కుటుంబ సభ్యులతో విరోధము, తండ్రిగారికి అనారోగ్యము.

**మూడవ వారం:** చెడ్డవ్యక్తుల పరిచయము వలన పేరుప్రతిష్టలకి భంగము కలుగుతుంది. ఋణదాతలనుండి ఒత్తిడి. తండ్రిగారి ఆరోగ్యము బాగుండదు. వృత్తిఉద్యోగాలలో చికాకులు. మనసుని కలవరపెట్టే ఆలోచనలు. వైద్యసంబంధ ఖర్చులు, ధన ఇబ్బందులు వుంటాయి.

**నాలుగవ వారం:** వ్యవసాయదారులకి ప్రోత్సాహకము వుంటుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. విద్యార్థులకి దూరప్రాంత ఉద్యోగావకాశాలు. వృత్తిలో మార్పుకై ప్రయత్నాలు, ప్రభుత్వోద్యోగులలో వ్యతిరేకత, చికాకులు అధికంగా వుంటాయి.

## ఫాల్గుణ మాసము (19.02.2015 నుండి 20.03.2015)

**మొదటి వారం :** చెడ్డవ్యక్తుల సహవాసము వలన పేరు ప్రతిష్టలకి భంగము. స్త్రీల వలన ధననష్టము. వైద్యులు, న్యాయవాదులకి ప్రోత్సాహము. స్పెక్యులేషన్ కలసి వస్తుంది. కొన్ని ముఖ్యమైన పనులు వాయిదా పడుతూవస్తాయి. వాహనాలు రిపేరు చెయ్యాల్సివస్తుంది.

**రెండవ వారం:** భార్యాభర్తల మధ్య అవగాహనా లోపము. తాత్కాలిక ఎడబాటు. వృత్తిలో



ఆదాయము పెరుగుదల, స్థిరాస్తులు, వాహనాలు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి తరపు బంధువులతో విరోధాలు, కోర్టుసమస్యలు పరిష్కారము అవుతాయి. వాహన, ధన లాభాలు.

**మూడవ వారం :** తల్లిగారి ఆరోగ్యంపై శ్రద్ధ, ప్రేమికుల మధ్య ఎడబాటు, అవగాహనా లోపము. క్రీడాకారులకి చక్కని అవకాశాలు. స్త్రీలకి అనారోగ్యము, అనవసర ఆలోచనలతో మనసుకి ఇబ్బంది. చర్మ, అజీర్ణ సంబందమైన అనారోగ్యముల వలన వైద్య, ఔషధ స్వీకరణలుంటాయి.

**నాలుగవ వారం :** ఆకస్మిక ధనలాభము, ఆర్థిక సమస్యలు పరిష్కారము. తల్లితరపు బంధువుల నుండి ఆదాయము అందుతుంది. వ్యాపారభాగస్తుల నుండి విడిపోయే అవకాశము. భార్యాభర్తలమధ్య అవగాహనా రాహిత్యము. స్థిరాస్థులపై పెట్టుబడులు వ్యవసాయదారులకి ప్రోత్సాహము.

## చైత్రమాసము (21.03.2015 నుండి 18.04.2015)

**మొదటి వారం :** వ్యాపారభాగస్థులు లేదా జీవిత భాగస్వామితో ప్రారంభములో చికాకులు, అపార్థాలు ప్రతి పనియందు వైరాగ్యము, మాటల వలన ఇతరులతో అపార్థాలు, స్పర్థలు, సేవకులు, మోసపూరిత వ్యక్తులు చివరి నిమిషములో ఆశాభంగాలు కలిగించుట, పనులు ఆలస్యం, వృత్తిపరంగా జీవిత భాగస్వామికి రావాల్సిన అధికారములో జాప్యము, తల్లి గారితో సలహా సంప్రదింపులు.

**రెండవ వారం:** గవర్నమెంటు వృత్తిలో వుండే వారికి, లేదా భాగస్వామికి అధికారులతో ఒత్తిడి, వేధింపులు, దూరప్రాంతానికి వృత్తిపరమైన ప్రయాణాల వలన చికాకులు, నిద్రలేమి, నూతనవ్యక్తులు పరిచయము, ఆరోగ్యములో అధికశ్రమ వలన ఒత్తిడి, అలసట, కుటుంబసభ్యులతో మాటల వలన సహకార లోపము, సేవకులు మాట వినరు.

**మూడవ వారం:** ఆకస్మిక వార్తలు, అనుకోని విషయాలు, మనసుకి బాధకలిగే సంఘటనలు, ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరము. ఇన్సూరెన్స్, చిట్స్ ద్వారా ధనము లభ్యము. అక్రమ, అన్యాయ మార్గాలలో సంపాదన పరులకే సంపాదన లభ్యము. ఇరుగుపొరుగు మిత్రులు, తోబుట్టువులతో అశాంతి వాతావరణము, దగ్గర ప్రయాణాల్లో వారిని కలుస్తారు.

**నాలుగవ వారం:** గృహములో స్త్రీలకి స్వల్ప అనారోగ్యాలు, ఖరీదైన వస్తువులు, వస్త్రాలు, వెండి బంగారము వంటివి స్త్రీలను బహుమానాలుగా కుటుంబంలో ఇస్తారు. తండ్రిగారి ఆరోగ్యము, ఆదాయము, సహకారము, పేరు ప్రతిష్టలు మరుగున పడతాయి. వృత్తిపరంగా అదనపు ఆదాయము, ఇష్టమైన వ్యక్తుల్ని కలుస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

## వైశాఖమాసము (19.04.2015 నుండి 18.05.2015)

**మొదటి వారం:** ముందు మిమ్మల్ని అపార్థము చేసుకకున్న వ్యక్తులకి మీ విలువ ఆలస్యంగా తెలుస్తుంది. భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి, వారికి విలువైన సామాగ్రి సమకూరుస్తారు. మీ వృత్తిలో చాలా రకాలైన ఆటంకాలు, అవమానాలు, వార్తలు మీ మన:క్లేశాన్ని కలిగిస్తాయి. ఆత్మస్థైర్యము సన్నగిల్లుతుంది. ఆరోగ్యపరంగా అలసట, త్రిప్పట వున్న, ధైర్యాన్ని సంపాదించాలి.

**రెండవ వారం:** కుటుంబంలో స్త్రీలు లేదా సంతానము వలన అభివృద్ధి, లాభాలు, ఒక వార్త విస్మయానికి గురిచేస్తుంది. ఆకస్మిక ధనలాభములుండవచ్చు. జీవిత భాగస్వామి సలహాలు వినాల్సి వస్తుంది. వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యతలు వుంటాయి. కొన్ని రకాలైన ఊహించని చికాకులు వృత్తిలో ఆకస్మాత్తుగా వుంటాయి. స్థానచలనము, బదిలీలకు ఆస్కారము.

**మూడవ వారం:** ఊహించని ట్రాన్స్ఫర్‌లు, అధికారులతో విబేధాలు రావటం లేదా అవమానాలు కుటుంబంలో స్త్రీల వలన ధనాదాయము, భాగస్వామికి వృత్తిపరమైన మార్పులు, ఆదాయాభివృద్ధి, కోలీగ్స్ లేదా అధికారులతో అభిప్రాయబేధాలు, పూర్వం వున్నవి తొలగిపోయే అవకాశాలు.

**నాలుగవ వారం:** ఇష్టమైన వ్యక్తుల్ని కలుస్తారు. వారితో విందు, వినోదాలలో పాల్గొంటారు. సంతానానికి వృత్తి లేదా విద్యాపరమైన అభివృద్ధి, వారి వలన శుభవార్తలు, ఆలోచనలు బలంగా



Dr Edupuganti Padma ja Rani

వుంటాయి. వృత్తిపరంగా చికాకులు ఎదుర్కొంటున్న గృహములో వాతావరణము ఆహ్లాదకరంగా వుంటుంది. తండ్రిగారికి ఆదాయాభివృద్ధి, గౌరవాలు సన్మానాలు.

## జ్యేష్టమాసము (19.05.2015 నుండి 16.06.2015)

**మొదటి వారం:** విద్యార్థుల రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్య నిమిత్తము ప్రకృతి ఆశ్రమాలు పర్యటన, రావాల్సిన సమాచారము అందక సరియైన సమయములో ఇబ్బందులుంటాయి. తోటలు, పాడిపరిశ్రమలు, వ్యవసాయముపై ఆసక్తి, ఆత్మీయుల ఎడబాటు, అకారణ కలహములు, ప్రయాణములు, తండ్రిగారి కొరకు ధనవ్యయము, ఉన్నత బంధువులకై దరఖాస్తులు.

**రెండవ వారం:** కుటుంబములో పెద్దవారి కొరకు ధనవ్యయము, హాస్పిటల్స్ లేదా ఆశ్రమాలు సందర్శన, గుప్తదానాలు, విరాళాలు సేకరణ, సేవకులతో వాగ్వివాదాలు, వారికొరకై అనుకోని ఖర్చులు, తండ్రిగారి ఆదాయాభివృద్ధి, కుటుంబంలో ఒకరికి ఉపాధి అవకాశాలు, వృత్తి నిమిత్తం హోదా గౌరవములో భాగస్వామి స్థానచలనము, సంతానార్థులు కొంత జాగ్రత్త అవసరము.

**మూడవ వారం:** కుటుంబములో శుభకార్యాల ఆలోచన, మంచి ఖర్చులు, వివాహాది విషయాల చర్చ, సంతానానికి సంబంధిత అంశాల్లో వృద్ధి, వారి సెటిల్‌మెంట్ విషయాల ఆలోచన, వాహన సౌఖ్యము, ప్రయాణాల్లో అప్రమత్తంగా వుండాలి. విలువైన వస్తువులు పోగొట్టుకునే అవకాశాలు, మిత్రులతో, ఇరుగుపొరుగుతో బేధాలు సమసిపోతాయి.. తండ్రి ద్వారా లాభాలు.

**నాలుగవ వారం:** కుటుంబములో స్త్రీల వలన ఆదాయాభివృద్ధి, లాభపరంగా వుంటుంది. వారి సహకారముతో విదేశీ ప్రయాణాలకి సన్నహాలు, సంతానము లేదా భాగస్వామికి ప్రయాణ సూచన. భార్యా తరపు బంధువుల నుంచి సహాయము అందుట. విదేశాలలో మిత్రులు లేదా భార్యావర్గము వారి సహకారముతో ఒక చక్కని ఆలోచనకి, కుటుంబములో శుభకార్యాలకి ప్రణాళికలు వేసుకుంటారు. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల్ని, రాజకీయ నాయకులని కలుస్తారు.

## అధిక ఆషాఢమాసము (17.06.2015 నుండి 16.07.2015)

**మొదటి వారం:** వృత్తిలో అభివృద్ధి, అధికార హోదా, అధికారుల ఆదరణ, ధైర్యంగా వుంటారు. సంతానము వలన, ప్రమోషన్ వలన ఊహించిన విధంగా వాతావరణం లాభదాయకంగా వుంటుంది. గృహములో శుభకార్యాల ఆచరణ, ధనవ్యయము, వాహనాలు, గృహ నిర్మాణమునకై ఆలోచనలు, దానికి సంబంధిత మంచి ఖర్చులు, శుభకార్య, విందు వినోద నూతన వాహనాలకి అనుకూల కాలము.

**రెండవ వారం:** మనసు ప్రశాంతత తక్కువ. వృత్తిలో సమస్యలు ఎదుర్కొవటము, అదనపు బాధ్యతలు, శ్రమాంతర విజయాలు, స్వతంత్ర వృత్తి ప్రారంభమునకై ఆలోచనలు, శ్రమకు తగ్గ ప్రతిఫలము దక్కుట, స్పెక్యులేషన్ నందు నష్టాలు, నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలించుట, దగ్గర ప్రయాణాలలో మీ కన్నా చిన్న వారిని సోదర సోదరీలని కలిసి ముచ్చటించుట, మోసము చేసే వ్యక్తులతో స్నేహాలు.

**మూడవ వారం:** నూతన కార్యక్రమాలకి శ్రీకారము. రియల్ ఎస్టేట్, భూముల కొనుగోలు విషయాల్లో తోబుట్టువులకి సహకారము. స్థిరాస్తులు, కొత్త వెంచర్లు లాభసాటిగా వుంటాయి. పిల్లలు సహకరిస్తారు. నూతన ఆలోచనలు అమలు పరుస్తారు. కీలక నిర్ణయాలు అమలు పరుస్తారు. అధికారులని కలుస్తారు. వృత్తిపరంగా అధికార హోదా వుంటుంది. స్థాన చలనము ఆలోచనలు.

**నాలుగవ వారం:** విదేశీ ప్రయాణాల ఆలోచనలు, భార్య తరపు వారి సహకారము, వ్యసనాలకై ఖర్చు, ఖరీదైన రెస్టారెంట్లలో విందు, వినోదాలకై ధనవ్యయము, సేవకుల సహకారలోపము, వారం మధ్యలో ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. త్రిపుట, అలసట, శ్రమాధిక్యత వృత్తిపరంగా ఎక్కువగా వుండుట వలన స్వల్పంగా అజీర్ణము, అనారోగ్య సూచన.



## నిజ ఆషాఢమాసము (17.07.2015 నుండి 14.08.2015)

**మొదటి వారం:** ప్రారంభములోనే ఒక శుభవార్త గృహములోని కుటుంబసభ్యుల అభివృద్ధి పరంగా లాభాలు, వృత్తిపరంగా విజయాలు, అదనపు బాధ్యతలు, మీ సంతానముతో ఒక అంగీకారానికి వస్తారు. అధికారుల అనుకూలత, ప్రమోషన్ వలన భాగస్వామి దూరప్రాంత చలనము, తల్లిదండ్రులు ఆర్థిక సహాయము, స్థిరాస్తులపై లాభాలు వుంటాయి.

**రెండవ వారం:** వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకి ఉద్యోగములో మార్పు ఉంటుంది. (ట్రాన్స్‌ఫర్ లేదా చోటు మార్పు). జీవిత భాగస్వామికి ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడులు, భాగస్వాముల నుంచి లేదా వృత్తిపరంగా కుటుంబంలో స్త్రీల నుంచి ఆదాయము అందుతుంది. సంతానమునకు ఆశించిన వృత్తి లభ్యము.

**మూడవ వారం:** నూతన పదవులప్రాప్తి, గౌరవము, ఆరోగ్యము, సుఖ ఫలములుంటాయి. వివాహాది అంశాల్లో చురుకుగా నిర్ణయాలు సాగవు. ఇష్టమైన వారిని కలుస్తారు. విందు వినోదాలలో పాల్గొంటారు. జీవిత భాగస్వామి లేదా పార్టనర్స్ వల్ల ప్రోత్సాహము, సహకారము, స్థిరాస్తులపై ఆదాయము, శుభం, ధనాదాయము, ధైర్యము, భూ లాభము.

**నాలుగవ వారం:** ప్రమోషన్ వల్ల, సంతానాభివృద్ధి వలన లాభదాయక వాతావరణము వుంటుంది. కుటుంబములోని వారికి మంచి ఉద్యోగావకాశాలు, దూరప్రాంత మిత్రుల సహకారము, ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారము, శరీరముపై శ్రద్ధ పెరగటం, జిమ్‌లు మొదలైన వ్యాయామశాలలకి వెళ్ళటం, వ్యక్తిగత ఖర్చులు, ప్రారంభములో ముఖ్యమైన పనులు వాయిదా వేయుట మంచిది.

## శ్రావణ మాసము (15.08.2015 నుండి 13.09.2015 )

**మొదటి వారం:** అధిక మొత్తంలో ధనము చేకూరుతుంది. సంతానానికి సంబంధించి విద్యాపరంగా మంచి అవకాశాలు వస్తాయి. మీ మాట వలన, కుటుంబం వలన చాలా లాభసాటిగా వుంటుంది. రోగాల నుంచి, రుణాల నుంచి ఉపశమనము, పోటీల్లో విజయము, కుటుంబములో ఒకరికి పోటీ పరీక్షలలో ఆశించిన అభివృద్ధి వుంటుంది. యత్నకార్యసిద్ధి, దూరప్రాంతము నుంచి అందే వార్త విస్మయానికి గురి చేస్తుంది.

**రెండవ వారం:** గృహానికి సంబంధించి, వ్యక్తిగత, వృత్తి కొరకు ఖరీదైన ఎలక్ట్రానిక్స్ వస్తువులు, స్టేషనరీ మొదలైన వాటికి వ్యయము చేస్తారు. మిత్రులతో అభిప్రాయ బేధాలుండవచ్చు. బంధువులకి అనారోగ్యము, గవర్నమెంటు వారికి టాక్స్‌లు, వైద్యులని సంప్రదించుట, కంటికి సంబంధించి స్వల్ప చికాకులు, రెంట్స్ వసూలు, దుర్వార్త శ్రవణము.

**మూడవ వారం:** అన్నదమ్ములకి సహకరిస్తారు. అద్దెలు వసూలు, ఆదాయాభివృద్ధి, స్పెక్యులేషన్ విషయంలో బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆకస్మిక ధనలాభాలు, తల్లికి స్థిరాస్తుల మార్పు, సేవకుల సహకారము, తల్లిగారి ప్రోత్సాహంతో నిర్ణయాలు, పోలీస్, వైద్య వృత్తుల వారికి ప్రోత్సాహం, రుణాలు తీరుస్తారు.

**నాలుగవ వారం:** వివాహ ప్రయత్నాలు చేస్తారు. తండ్రి గారి నుంచి ఆర్థిక సహాయములు, విదేశీ మిత్రుల సహకారంతో సంతానము, ఉన్నత విద్యకై చేయు ప్రయత్నం ఫలిస్తాయి. విదేశీ ద్రవ్యము వలన లాభము, సంతానం పోటీ పరీక్షలలో విజయం పొంది దూరంగా వెళ్లే అవకాశాలు, న్యాయపరమైన అంశాల్లో అనుకున్న తీర్పులు, రుణాలు తీరుస్తారు.

## భాద్రపద మాసము (14.09.2015 నుండి 12.10.2015)

**మొదటి వారం:** భాగస్వామికి సంబంధించి అధికారహోదా మరియు స్థానమార్పు. వృత్తిపరంగా దూరప్రాంత చలనము, అధికారులతో ఒత్తిడి, పనులలో చికాకులు, భాగస్వామికి సంబంధ టాక్స్‌లు చెల్లింపులు, కావాల్సిన వారికి ఆసుపత్రిలో పరామర్శలు, సంతాన సంబంధ విషయాల్లో ఆలోచనలు స్థిరంగా వుంటాయి. మీ సలహాల వలన ఇతరులకి ఇబ్బందులు.

**రెండవ వారం:** దూరప్రాంతములో వుండే విదేశీ మిత్రుల సహకారంతో సంతానము ఉన్నత విద్యకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల ఆదాయము పెరుగుతుంది. విదేశీ ద్రవ్యం వలన లాభం వుంటుంది. సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధించి దూరంగా వెళ్లే ప్రయత్నాలు ఫలిస్తాయి. కంటికి, పంటికి సంబంధ అంశాలలో జాగ్రత్తలు అవసరము.

**మూడవ వారం:** వ్యక్తిగత శ్రద్ధ, వృత్తిపరమైన అభివృద్ధికి చేయు ఆలోచనలు అధికముగా వుంటాయి. ప్రయాణాలతో లాభదాయకంగా వుంటుంది. భాగస్వామికి ప్రయాణ సూచన, ఆమె తరపు బంధువుల సహకారము, పోటీ పరీక్షలలో జయము, వారం మధ్యలో ప్రతి విషయంలో జాగ్రత్తగా వుండాలి. అధిక శ్రమ, త్రిప్పట, అలసట వృత్తిపరంగా అనవసర ప్రయాణాలు జాప్యం.

**నాలుగవ వారం:** మిత్రులు లేదా తోబుట్టువలకి సంబంధిత శుభకార్యాలకి, ముఖ్యమైన అంశాలకి ఖర్చు, వృత్తిలో మోసం చేసే వ్యక్తులు తారసపడతారు. విదేశీ వస్తువులు లభ్యము. తల్లిదండ్రులు దూరప్రాంత ప్రయాణాలు మీ మిత్రుల లేదా తోబుట్టువుల సహకారముతో సంతానము లేదా తల్లి గారి నుంచి లాభాలు ఒక వార్త ఎప్పటి నుంచో రావాల్సింది వస్తుంది.

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015)

**మొదటి వారం:** న్యాయపరమైన అంశాలలో అనుకున్న తీర్పులు, రుణాలు తీర్చటం, భూ సంబంధిత పన్నులు చెల్లించటం, స్థిరాస్తిపై పెట్టుబడి యోచన, స్థిరాస్తులపై ఆదాయము, స్పెక్యులేషన్ విషయాలలో ఆసక్తి, మీ ఆలోచనలు ఇతరులకి అహంభవముగా కనపర్చటం, ఆత్మవిశ్వాసము మొండిగా నిర్ణయాలు వారం చివరలో ప్రయాణాల్లో ముఖ్యమైన వస్తువులు జాగ్రత్త.

**రెండవ వారం:** గృహము మారే ప్రయత్నాలు చేస్తారు. కంటికి సంబంధించి ఖర్చులు, సేవకుల సహకారము. భాగస్వామి లేదా సంతానమునకు సంబంధించి స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, వారికి పోటీ పరీక్షలలో విజయావకాశాలు, నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు, ఇష్టమైన వ్యక్తుల్ని కలిసి విందు వినోద కార్యక్రమాలలో పాల్గొనుట.

**మూడవవారం:** కుటుంబంలో వారికి విలువైన కానుకలు వస్తు, వస్త్ర బంగారము, వెండి వంటివి బహుమానాలుగా ఇస్తారు. చిన్ననాటి మిత్రులతో ముచ్చటిస్తారు. చాలాకాలంగా వృత్తిపరమైన సమస్యలు పరిష్కారము. కొత్త కార్యక్రమాలపై ఆలోచనలు, కుటుంబంలో మీ మాటల వలన సభ్యులు బాధపడతారు. ఎదుటివారిని నిందిస్తారు. కుడికన్ను విషయములో శ్రద్ధ అవసరము.

**నాలుగవ వారం:** కుటుంబంలోని వ్యక్తుల వలన అభివృద్ధి, ఆకస్మిక లాభాలు వారి వలన వుంటుంది. శరీర సంబంధ బాధలు కలిగే సూచనలు. ప్రమాదాలకు దూరంగా వుండాలి. వ్యాపార, వ్యవహారాలలో ఇబ్బందులు, అవమానాలు, విద్య ఆటంకాలు మొదలైన అంశాలలో జాగ్రత్తగా వుండాల్సిన సమయం. మెళకువతో వ్యవహరించాలి.

## కార్తీక మాసము (12.11.2015 నుండి 11.12.2015)

**మొదటి వారం:** వాహనము కొనుగోలుకు ఆసక్తి. స్థిరాస్తుల, గృహ, విద్య, తల్లిగారి అంశాలలో కీలక నిర్ణయాలు. సుఖాలకి దూరము, భాగస్వామితో పేచీలు, ఇంట్లో సమస్యలు, మానసిక అశాంతి, పోటీదారుల సవాళ్లు, కోర్టులో ఆశించని తీర్పులుంటాయి. ప్రయాణ సమయాల్లో జాగ్రత్తగా వుండాలి. వాహన చోదకులు గతంలో చేసిన వాటికి పనిష్మెంట్‌ల సూచన.





**రెండవ వారం:** ధైర్యసాహసాలు పెరుగుతాయి. పరాక్రమంగా వుంటారు. ఆగిన పనులు ముందుకు వెడతాయి. మిత్రులు, తండ్రిగారు, సహకారము దూరప్రాంతము నుంచి రావాల్సిన సమాచారము, నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు, విదేశీ ప్రయాణముకై ఆసక్తి, మిత్రులు, సహకారముతో విదేశీ ఆలోచనలు సఫలవంతము. మిత్రులకై ఖర్చులు.

**మూడవ వారం:** కమ్యూనికేషన్‌స్కిల్స్ పెరుగుతాయి. మేనేజ్‌మెంట్ రంగాల వారికి, న్యాయవాదులకి ధైర్యంగా, సాహసంగా వృత్తులు నిర్వహించువారికి అనుకూల సమయము. తండ్రి లేదా మిత్రులు దూరప్రాంత పుణ్యక్షేత్ర సందర్శనకై ప్రణాళికలు వేస్తారు విజయవంతముగా. కానీ ప్రయాణాల్లో చాలా జాగ్రత్తగా వుండాలి.

**నాలుగవ వారం:** భాగస్వామి కొరకు ఖర్చు చేస్తారు. వారి వృత్తిపరమైన అధిక శ్రమ వలన చికాకులు, త్రిప్పట వలన స్వల్ప అనారోగ్యము, వారికై విలువైన వస్తువులు సేకరణ, స్త్రీలకి బహుమానాలు, ఆదాయాభివృద్ధి, కుటుంబములో బంధువుల రాక వుంటుంది. తల్లి లేదా కుటుంబ సభ్యులకై ఆరోగ్య పరమైన పరీక్షల కొరకు ధనవ్యయము వృత్తిపరంగా లేదా వ్యక్తిగతమైన విషయములో రెండు రోజులు బంధువుల ఇంట బస.

## మార్గశిర మాసము (12.12.2015 నుండి 10.01.2016)

**మొదటి వారం:** తొందరగా, వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. కమ్యూనికేషన్‌స్కిల్స్ పెరుగుతాయి. దేహానికి సంబంధించి ఎలక్ట్రానిక్, పదునైన వస్తువులతో జాగ్రత్తగా వుండాలి. ఉద్వేగం, కోపము కూడా వుంటాయి. స్థిరాస్తి పెట్టుబడి వారు, వాహనాలు నడిపేవారు ఆలోచనలు, దృష్టి సరిచూసుకోవాలి, చేసే పనులపై, వృత్తిలో అదనపు బాధ్యతలు.

**రెండవ వారం:** శ్రమకు తగిన ఫలితము తక్కువ వుంటుంది. అదనపు బాధ్యతల వలన శ్రమ, అలసట, త్రిప్పట వుంటాయి. వారం మధ్యలో ముఖ్యమైన అంశాలు ప్రయాణము, నిర్ణయాలు అన్ని వాయిదా మంచిది. పనులలో ఆటంకాలు జాప్యము, సేవకులు విసిగిస్తారు. సమయానికి కావాల్సిన పనులు అన్ని వాయిదాలు, వృత్తిలో ఇతరుల జోక్యము చికాకుని తెప్పిస్తుంది.

**మూడవ వారం:** ప్రాథమిక విద్యకై, వాహనములకై, గృహ నిర్మాణ మరమ్మత్తులకై అధిక వ్యయము చేయాల్సి వస్తుంది. మీ వ్యక్తిగత అవసరాలకి, ఎలక్ట్రానిక్ పరికరాలకి, వృత్తి సంబంధ అంశాలకి వ్యయము చెయ్యాలి. మీ సలహాల వలన ఇతరులు ఇబ్బంది పడతారు. స్పెక్యులేషన్ విషయములో జాగ్రత్తగా వుండాలి.

**నాలుగవ వారం:** ఆకస్మిక ధనలాభము వున్నప్పటికీ కుటుంబములో వారితో అకారణ కలహాలు, మంచికి వెళ్లినా అర్ధము చేసుకునే వారు తక్కువ. ఇతరుల వలన ఉద్రేకాలు పెరిగి అసహనంగా, కోపముగా చికాకులు పెంచుకుంటారు. సంతానముతో సహకారము తక్కువ. మీ ఆలోచనలకి ఆటంకాలు, స్పెక్యులేషన్ విషయంలో ఆసక్తి, బంధువుల ఇంట బస చేస్తారు.

**పరిహారాలు:** 8 శుక్రవారములు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుంకుమ అర్చన, గురు చరిత్ర పారాయణం, 3 గురువారములు 750 గ్రా॥ శనగలు, గుగ్గిళ్ళుగా చేసి సాయి ఆలయంలో ఇవ్వవలెను, వృద్ధులకు రోగగ్రస్తులకు సేవ చేయుట, వారి మందులకు కావలసినధనం ఇచ్చుట, వారికి ఉపయోగపడే వస్తువులు దానం చేయుట.

**గమనిక:** గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి, శుభఫలితాలను పొందగలరు.

Dr. Edupuganti Padmaja Rani

# తులారాశి :

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

ఆదాయం 08 - వ్యయం 08 రాజపూజ్యం 07 - అవమానం 01

## తులా రాశి - నెలవారీ ఫలితములు

### పుష్యమాసము (23.12.2014 నుండి 20.01.2015 వరకు)

**మొదటి వారం:** వ్యాపార విస్తరణకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లలు ఆర్థికముగా సహకరిస్తారు, వ్యసనాలపై ఆసక్తి పెరుగుతుంది. అనవసర వ్యక్తులు మీ చుట్టు చేరతారు, వారి మాటల వలన మీరు మోసము! వృత్తిలో మార్పులు కొంత అసహనాన్ని గురి చేస్తారు!

**రెండవ వారం:** నూతన ఉత్సాహముతో కొత్తపనులు ప్రారంభిస్తారు, వాహనాల వలన ఇబ్బందులు, అధికారములో వున్న మిత్రుల సహకారము, ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. కుటుంబ అవసరాలకి పిల్లలు సహకరిస్తారు, స్థిరాస్థులపై ఆదాయము లభ్యమవుతాయి.

**మూడవ వారం:** ఉద్యోగరీత్యా ప్రయాణాలు చేస్తారు, గృహ అవసరాలకి విలువైన వస్తువులు సమకూర్పు, పిల్లల విషయములో ఆందోళన కరమైన వార్తలు! ఇష్టమైన వ్యక్తులు అకారణంగా దూరము, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి, వృత్తిలో స్త్రీల సహకారముంటుంది.

**నాలుగవ వారం:** వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధిస్తారు, స్పెక్యులేషన్, జూదం, రేసులు మొదలగునవి వానివలన నష్టములుంటాయి, సౌకర్యాలు తగ్గుతాయి, ఇతరుల గృహములో బసచేస్తారు.

### మాఘమాసము (21.01.2015 నుండి 18.02.2015 వరకు)

**మొదటి వారం:** ఆదాయముకన్న ఖర్చు ఎక్కువగా వుంటుంది. బంధువులతో విరోధాలు, స్త్రీల వలన చెడ్డపేరు, ధననష్టము కలుగుతాయి, ఋణదాతల నుంచి ఒత్తిడి, కుటుంబ విషయాలలో అశాంతిగా, వృత్తిలో ఇతరుల జోక్యము తీవ్రమైన అసహనాన్ని కలిగిస్తుంది.!

**రెండవ వారం:** ప్రేమికుల మధ్య మనస్పర్థలు, ఎడబాటు, మనసుని కలవరపెట్టే వార్తలు వినటము, స్థిరాస్థులు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి, పుణ్యక్షేత్రాలు సందర్శనలు, స్నేహితుల చేతిలో మోసపోవటము, వేళకు సంబంధించిన సరియైన ఆహార స్వీకరణ లేక అనారోగ్యాలు!

**మూడవ వారం:** అనవసర ప్రయాణాలలో కాలము వృధా! గృహములో విలువైన వస్తువుల సమకూర్పు, రహస్యంగా ఇష్టమైన వ్యక్తులని కలవటము, ఋణ ప్రయత్నాలు వాయిదా పడటము, సంతానము, వివాహ విషయములో ఒక నిర్ణయానికి రావటము.

**నాలుగవ వారం:** వృత్తిలో మార్పు, అభివృద్ధి, స్థిరాస్థుల అభివృద్ధికి ప్రయత్నాలు చేయటము, సంతాన విషయములో శుభవార్తలు వినటము, కోర్టు సమస్యల నుంచి విముక్తి, స్త్రీలకు అనారోగ్యము, జీవిత భాగస్వామితో విరోధము.

### ఫాల్గుణమాసము (19.02.2015 నుండి 20.03.2015 వరకు)

**మొదటి వారం:** కుటుంబ సభ్యులు దూరము కావటము, ఇంట్లో విలువైన వస్తువులు పోవటము, జీవిత భాగస్వామికి అనారోగ్యము, అనవసర ప్రయాణాల వలన కాలము వృధా, సౌకర్యాలు తగ్గి ప్రతి పనిలోను అలసట! కుటుంబ అవసరాలకి సంతానం సహకారము.



**రెండవ వారం:** నివాసస్థలము మార్చే ప్రయత్నాలు, శుభకార్యాలు వాయిదా పడటము, బంధువులతో విరోధాలు, స్త్రీలకి అనారోగ్య సమస్యలు, అనవసర వ్యక్తుల వలన పేరు ప్రతిష్టలకి భంగము, చెడ్డ వ్యక్తులవలన అనుకోని కష్టములు, వృత్తి వ్యాపారాదులపై శ్రద్ధ తగ్గటము.!

**మూడవ వారం:** తల్లితండ్రుల సహకారముతో కుటుంబ సమస్యలు పరిష్కారము చేసుకోవటము, ఋణాల నుంచి విముక్తి, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చెయ్యటము, వైద్యశాలలు సందర్శనలు, వృత్తిలో మార్పు కొరకై ప్రయత్నాలు చెయ్యటము.

**నాలుగవ వారం:** నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు, శుభకార్య ప్రయత్నాలు ఫలించటము, స్థిరాస్థులు పెట్టుబడి, స్వంత ఊరు సందర్శన, తల్లిగారి యోగక్షేమాలు, వారికి సౌకర్యాలు కలిగించటం, వృత్తి రీత్యా దూరప్రయాణాలు.

### చైత్రమాసము (21.03.2015 నుండి 18.04.2015వరకు)

**మొదటి వారం:** కోర్టు సమస్యల నుండి విముక్తి. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామికి అనారోగ్యము. భార్యా భర్తల ఎడబాటు. విద్యార్థులకి పోటీ పరీక్షలలో విజయం. తోబుట్టువులకి వృత్తిలో అభివృద్ధి. చెడ్డ వ్యక్తుల పరిచయము లేదా వారివల్ల మోసపోవుట. సంతానానికి సంబంధిత ఖర్చులు విద్యాపరంగా. మాటవల్ల చిరాకులు, అపార్థాలు.

**రెండవ వారం:** భాగస్వామి లేదా వ్యాపార భాగస్తులతో విబేధాలు. భార్యతరపు ఆదాయము. మాటలవల్ల ఇబ్బందులు, ఆత్మవిశ్వాసం పెరగటం, పన్ను లేదా కన్నుకి సంబంధ అనారోగ్యాలు. వివాహ ప్రయత్నాలు వాయిదా. సంఘంలో వివాదాలు. ఖాతాదారులతో సమస్యలు. కోపము, ఉద్వేగాలు పెరగవచ్చు. భార్య ఆరోగ్యములో స్వల్ప జాగ్రత్తలు. వైద్యుల సంప్రదింపులు.

**మూడవ వారం:** ఋణాలు ఫలిస్తాయి. న్యాయవాదులను సంప్రదించి సలహాలు స్వీకరిస్తారు. బంధువులతో విబేధాలు. అధికారులతో వైరము. ధనధాన్యసమృద్ధి. మనోధైర్యము, విద్యాగోష్ఠి, శాస్త్ర గోష్ఠి, వినోదములు. గుప్తదానాలు, ఆశ్రమాల సందర్శన. ప్రయాణాల్లో వ్యక్తుల పరిచయము. స్నేహాలకి దూరంగా వుండుట మేలు. వ్యసనాలపై ఆసక్తి, ఖర్చులు.

**నాలుగవ వారం:** ఆకస్మిక లాభాలు. స్త్రీలకి విలువైన కానుకలు. భూమి, గృహము, ఇంటి అద్దెలు మొదలయిన ఆదాయాలు పెరుగుతాయి. భాగస్వాముల మధ్య విబేదాలు. మీకు అనుకూలముగా వుంటాయి. అనుకూలత లేని వ్యక్తులు దూరం అవుతారు. వృత్తిలో కీలకమైన మార్పులు జరుగుతాయి. అదనపు ఆదాయానికి చేసే ప్రయత్నాలు ఫలించవు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

### వైశాఖమాసము (19.04.2015 నుండి 18.05.2015 వరకు)

**మొదటి వారం:** సంతానమునకు సంబంధించి ఆందోళన. భార్యకు ఆదాయాభివృద్ధి. కుటుంబానికి సంబంధించిన ధనవ్యయము. భార్యాభర్తల మధ్య స్వల్ప మనస్పర్థలు. చిన్నచిన్న విషయాలకే కలహాలు. వ్యాపార భాగస్తుల మధ్య అవగాహనా లోపములు. తల్లి వైపు బంధువులతో విరోధాలు. ఇతరుల జోక్యంతో వృత్తిలో చికాకులు ఎదురొనాల్సి వస్తుంది. జాగ్రత్తగా నడవాలి.

**రెండవ వారం:** కుటుంబ అవసరాలకి భాగస్వామి ధనసహాయము అదనముగా అందుతుంది. వృత్తిపరంగా ఆదాయాభివృద్ధి, ప్రయాణాలు, ఆటంకాలు, అదనపు బాధ్యతలు, శ్రమకు తగిన గుర్తింపు తక్కువ. భాగస్వామికి కుటుంబపరమైన ఖర్చుల వలన ఆర్థిక పరమైన చిక్కులు. కుటుంబసభ్యులకు రావలసిన ధనము రాకపోవుటచే మాటమాట పెరిగి అన్యోన్యము తగ్గదల.

**మూడవ వారం:** తండ్రిగారి సలహాలు పాటించుట లేదా వారసత్వపు ఆస్తి లభ్యము. మానసిక ప్రశాంతత తక్కువ. వింత ఆలోచనలు, సౌందర్య పిపాస, విందువినోదాలపై మక్కువ అనవసర వ్యక్తులకై ధనవ్యయము. తోబుట్టువులు లేదా మిత్రులకి పోటీలో విజయము. నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు. వాహన వృత్తులవారు జాగ్రత్తగా వుండాలి.



Dr. Edupuganti Padma ja Rani

**నాలుగవ వారం:** స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలు చేస్తారు. కొన్నిసందర్భాలలో నిందలు, చికాకులు బాధిస్తాయి. తండ్రిగారికి కూడ అశాంతి. గతంలో చేసిన పొరపాట్లకి ప్రతిఫలము ఈ సమయములో సూచన. కోర్టు తీర్పులలో ఆశాభంగాలు. చెడ్డ వ్యక్తుల సహచర్యం వలన ఇబ్బందులు. వృధ ధనవ్యయం కనుక జాగ్రత్తలు వహించండి. స్థానచలము.

## జ్యేష్ఠమాసము (19.05.2015 నుండి 16.06.2015 వరకు)

**మొదటి వారం:** ప్రారంభము నుండే జాగ్రత్తగా వుండాలి. అనవసర ప్రయాణాలు, పనులు వాయిదా వేయండి. ఆరోగ్య పరంగా శ్రద్ధ అవసరము. దీర్ఘకాలిక పెట్టుబులకి ఆకస్మిక ఆదాయానికి సూచనలు. వృటత్తలో అవమానాలు, చికాకులు, అధికారులతో వేధింపులు. ఎలక్షన్స్‌లో విజయాలు కూడా అవకాశాలున్నప్పటికీ, వృత్తిలో ఇబ్బందులు, అనుకోని ప్రయాణాలు, ఖర్చులు.

**రెండవ వారం:** చేయువృత్తి నుండి అదనపు ఆదాయము. సంతానానికి అభివృద్ధి వారికి విదేశీ అవకాశాలు లేదా దూరప్రాంత విద్య, ఉద్యోగ సూచన. వారితో ఎడబాటు వలన సంతాన సంబంధ ఆందోళన. రక్తసంబంధ వ్యాధులు, మంచికి వెడితే చెడు ఎదురేయ్య పరిస్థితి. ప్రయాణల్లో, వాహనాలు నడుపుట యందు జాగ్రత్త అవసరము.

**మూడవ వారం :** వృత్తిపరంగా ప్రమోషన్‌కి అవకాశాలున్నప్పటికీ అధికారుల ఇబ్బంది, వేధింపులతో తాత్కాలికంగా విభేధాలు. పేరు ప్రతిష్టలకి ఇబ్బందులు ఏర్పడతాయి. కుటుంబంలో స్త్రీల ఆర్థిక సహాయము. ఇన్సూరెన్స్, చిట్స్‌కి సంబంధించిన ధనము వచ్చేసూచన. వృత్తిలో నూతన వ్యక్తుల పరిచయాలు, జోక్యాలు చికాకు కలిగిస్తాయి.

**నాలుగవ వారం:** అధికారుల వలన భయము. మానశిక క్లేశము. శత్రువులతో విభేధాలు. అనుకోని వార్తలు వినుట, బంధువుల రాకపోకల వలన ధన వ్యయములు. తాపం, స్వల్పభోజనము, అసత్యవాక్కులు, వస్త్రలాభము, కార్యవిఘ్నములు, స్వజన విరోధములు, యత్నకార్య భంగములు. సంతానానికి ఉపాధి సూచన, మీ స్నేహితుల మాట సహాయము.

## అధిక ఆషాఢమాసము (17.06.2015 నుండి 16.07.2015 వరకు)

**మొదటి వారం:** పోటీపరీక్షలలో విజయము పొంది నిరుద్యోగుల ఆశలు ఫలిస్తాయి వృత్తిలో. తండ్రిగారికి కోపము, పట్టుదల పెరుగుతాయి. చర్మవ్యాధులు చికాకులు పెడతాయి. వృత్తిలో అభివృద్ధి, హోదా పెరుగుతాయి. వైద్య, కంప్యూటర్స్ న్యాయవాద, ఉపాధ్యాయ వృత్తుల వారికి ఆశించిన గుర్తింపు, గౌరవాలు. ఆదాయములో అభివృద్ధికూడ వృత్తిపరంగా.

**రెండవ వారం:** పెద్దవారిని, సంఘంలో రాజకీయ నాయకులని కలియుట, పనులు వేహం, పుణ్యక్షేత్ర సందర్శన, తండ్రిగారు, జీవిత భాగస్వామికి ఖర్చులు, భాగస్వాములతో సెటిల్‌మెంట్, స్థిరాస్తులు కొనడానికి ప్రయత్నాలు జోరు, సభ్యులతో ఇంటియందు అవగాహనా రాహిత్యము, కుటుంబ వ్యక్తుల అనారోగ్యముకై వైద్య సంప్రదింపులు.

**మూడవ వారం:** తోబుట్టువులు లేదా మిత్రులకి ఉపాధి అవకాశాలు. మీకు వృత్తిపరంగా ప్రయాణాలు. మీకన్నా చిన్నవారైన తోబుట్టువులని కలుస్తారు. చర్మము, నరాలు సంబంధిత సమస్యలు. ఆత్మీయుల నుంచి ఎడబాటు, చెడుపనులయందు ఆసక్తి. స్థానచనము లేదా గృహము మారుటకు ఆలోచనలు, కుటుంబ చికాకులు.

**నాలుగవ వారం:** కుటుంబములో వారి వలన ఆకస్మిక లాభాలు. ధన, వాహన, వస్తు, వస్త్ర లాభాలు. శుభకార్యములకై ఆలోచనలు. తండ్రిగారి ఆదాయము స్థిరాస్తి అబివృద్ధికై పెట్టుకు ఆలోచనలు. వృత్తిలో గౌరవము. రాజకీయంగా పలుకుబడి వున్న వ్యకులతో సమస్యలు సెటిల్‌మెంట్‌కి సహకారము. జీవిత భాగస్వామి వృత్తిపరంగా ప్రయాణాలు. వారి కుటుంబ సభ్యుల సహకారము.



## నిజ ఆషాఢమాసము (17.07.2015 నుండి 14.08.2015 వరకు)

**మొదటి వారం:** పోటీపరీక్షలలో విజయము. అధిగారహోదా. నిరుద్యోగులకి వృత్తికి అవకాశాలు. కుటుంబంలో వివాహాది శుభకార్యాలు, ప్రయత్నాల ఫలింపు. చిరకాల వాంఛలు నెరవేరుట. స్నేహితులు, బంధువుల సహకారము. సకాలములో భాగస్వామి వలన ధనసహాయము, వారి ఆదాయ వృద్ధి. అనవసర ఖర్చులు అధికం, తండ్రిగారి గౌరవము పెరుగుట.

**రెండవ వారం:** మేనేజ్‌మెంట్, ఉన్నత హోదాల్లో వున్న వృత్తులవారికి మంచి సమయము. ఉన్నత విద్య నిమిత్తము, స్కాలర్‌షిప్స్ కోసము ప్రయత్నిస్తే ఫలిత ముంటుంది. బంధువులు లేదా చిన్ననాటి మిత్రుల ఇంట శుభకార్యాలకి వెళతారు. విందు, వినోదాలలో పాల్గొనుట, ఉత్సాహంగా చురుగా వుంటారు.

**మూడవ వారం:** చురుకుగా నూతన వ్యవహారాలకి శ్రీకారము చుడతారు. ఆదాయాభివృద్ధి వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిపరంగా హోదా, అభివృద్ధి, ప్రమోషన్, ఉద్యోగంలో మార్పు, ట్రాన్స్‌ఫర్ ఆశించిన చోటుకి. జీవిత భాగస్వామికి ఉపాధి అవకాశాలుంటాయి. వ్యాపారాభివృద్ధికి అదనపు పెట్టుబడి అవసరము.

**నాలుగవ వారం:** వృత్తి, వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు. భాగస్వాముల నుంచి, జీవిత భాగస్వామి నుంచి ధనము అందుతుంది. రావలసిన వార్త సకాలంలో అందుతుంది. వారం మధ్యలో ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా వేయుట అవసరము. ఆరోగ్యపరంగా అజీర్ణము వంటివి చిన్న అనారోగ్యాలుంటాయి. పనులలో జాప్యము. ఆటంకాలు అనవసర చికాకులు. వారాంతములో తీర్థయాత్రలు, ఖర్చు.

## శ్రావణమాసము (15.08.2015 నుండి 13.09.2015 వరకు)

**మొదటి వారం:** భార్యాభర్తమధ్య అనవసర కలహాలు. కుటుంబంలో అనవసర వ్యక్తుల జోక్యము విభేధాలకి దారి. వృత్తిలో అధికారములో నున్న స్త్రీ ఆధిపత్యము వలన మనఃక్లేశము. పోటీపరీక్షలకి, మిత్రులకి ధనవ్యయము. ఋణాలు చెల్లిస్తారు. ఆరోగ్యము బాగుంటుంది. శత్రువులకన్నా ముందుంటారు. క్రీడలలో రాణిస్తారు, కమ్యూనికేషన్ బాగుంటుంది.

**రెండవ వారం:** భాగస్వామికి ఖరీదైన బహుమానాలు. వారి వలన ఆకస్మిక లాభాలుటాయి. వారికి వృత్తిపరంగా ఆదాయము, జీవితభాగస్వామి వృత్తి మార్పుకి అవకాశాలు ఫలిస్తాయి. వ్యక్తిగత శ్రద్ధ పెరుగుతుంది. జిమ్‌లు, వ్యాయామాలు చేస్తారు. పోటీలలో ఆకస్మిక లాభాలు భాగస్వామికి కూడా వుంటాయి. విందు, వినోదాలు ఉత్సాహంగా ఉంటాయి.

**మూడవ వారం:** సంతానము వలన, ఋణాలు తీరుట వలన ప్రమోషన్ వలన లాభాలు. అధికారుల అనకూలత వుంటుంది. వృత్తిలో కొలీగ్స్‌తో చికాకులుంటాయి. పోటీపరీక్షలలో విజయాలు, స్నేహితుల వలన సహకారాలు. శత్రువులపై పట్టు. రోగాల నుంచి విముక్తి. ఉన్నతవిద్య ముఖ్యంగా పిహెచ్.డి. వంటి వాటికి అవకాశాలు. సీటు లభ్యము.

**నాలుగవ వారం:** వారం ప్రారంభంలో పనులలో జాప్యము, ఆటంకాలు, స్వల్ప అనారోగ్యములు, అజీర్ణము వంటివి. ముఖ్యమైన పనులు వాయిదా వేయుట రెండు రోజులు మంచిది. సంతానానికి ఉన్నత విద్యలో, విదేశాలలో సీటు లభ్యం. ఉపకార వేతనము వంటివి, గవర్నమెంటు సొమ్ము లభ్యము. ఆరోగ్యము బాగుంటుంది. తండ్రిగారు తీర్థయాత్రలకి సన్నాహాలు.

Dr. Eduruganti Padmaja Rani

## భాద్రపదమాసము (14.09.2015 నుండి 12.10.2015 వరకు)

**మొదటి వారం:** నూతన పదవుల ప్రాప్తి, గౌరవము. ఆరోగ్యము, తండ్రిగారికి సంతోషము, పేరుప్రతిష్టలు. శ్రమ అధికము. శ్రమాధిక్యతతో కూడిన ప్రతిఫలములు బలము లేని తిండి, తల్లితరపు బంధువలతో వ్యయము, విరోధములు అవమానాలు, వ్యూహములో వారి ఆరోగ్యముకై వైద్యుల సంప్రదింపులు, వారాంతరంలో ఇరుగుపొరుగుతో మాటామంతి.

**రెండవ వారం:** పార్ట్‌నర్స్, జీవితభాగస్వామి సహకారం, ప్రోత్సాహము లభిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం పెరగటం, సంఘంలోని వ్యక్తులతో సమస్యలు పరిష్కారాలు. కుటుంబలోని వారికి ఉపాధి అవకాశాలు. మిత్రుల సంతోషం, సహకారాలు వృద్ధి. పోటీ పరీక్షలలో విజయం మరియు ఋణాలు తీరటం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారము.

**మూడవ వారం:** గవర్నమెంటు బకాయిలు, టాక్స్‌లు చెల్లింపు. కుటుంబానికి అవసరమైన ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాలు కొంటారు. విద్యార్థులకి కావలల్సిన వస్తువులు సమకూరుస్తారు. కొనుగోళ్ళ వ్యవహారములో కొంత నష్టానికి గురి అవుతారు. విదేశీ వస్తువులు కొంటారు. భాగస్వామికి ఆదాయవృద్ధి చేయు ప్రయత్నాలు ఫలింపు.

**నాలుగవ వారం:** దేహసౌందర్యముపై ఆసక్తి, శ్రద్ధ పెరుగుతాయి. వానికి సంబంధిత పోటీలలో కూడా విజయము సాధిస్తారు. దానికి సంబంధిత ప్రైజులు, బహుమానాలు ధనము కూడా సూచన. మీకుగాని మీ సంతానమునకు గాని. మేధస్సుకు సంబంధించిన పోటీలల సైతం అవకాశాలు.

## ఆశ్వీయుజ మాసము (13.10.2015 నుండి 11.11.2015 వరకు)

**మొదటి వారం:** వివాహ సంబంధ ప్రయత్నాలు వాయిదా. భార్యభర్తల మధ్య విబేదాలు సమసిపోతాయి. కుటుంబానికి సంబంధించిన వ్యక్తులకి ఉపాధి అవకాశాలు, దూరప్రాంత వృత్తి మరియు విదేశీ అవకాశాలు, కుటుంబ పరమైన ధనలాభాలు, ఆకస్మిక లాభాలుంటాయి. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు. భాగస్వామికి విలువైన వస్తువులు కూర్పు.

**రెండవ వారం:** గృహమునకు కావల్సిన ఎలక్ట్రానిక్స్ పరికరాలు కొంటారు. ఇష్టమైన వ్యక్తుల్ని రహస్యంగా కలిసే యోచన. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఇరుగుపొరుతో సత్సంబంధాలు పెరుగుతాయి. గతంలో చికాకులు, విరోధాలు సమసిపోతాయి. కుటుంబాదాయం బాగుంటుంది.

**మూడవ వారం:** ఉన్నత విద్యకై లీగల్, వైద్య, విద్య, కంప్యూటర్ రంగాలలో ప్రయత్నించే వారికి అనుకూల సమయం. ఆరోగ్యము, భూలాభము, ధనధాన్య వస్త్రలాభాలు, వివాహ ప్రయత్నాలు, శుభాక్యాలోచనలు. కుటుంబలంలో ఒకరి వివాహమునకై చర్చలు. వారం మధ్యలో అనవసర ప్రయాణాలు వుంటాయి. ముఖ్యమైన పనులు కొద్దిగా వాయిదా వేయుట మంచిది.

**నాలుగవ వారం:** స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలు భాగస్వామికోసము చేస్తారు. అన్నదమ్ములకి ఆర్థిక సహకారము అందిస్తారు. అనవసర వ్యయాలు, వృధాఖర్చులు కూడా వుంటాయి. వ్యసనాలకై ఖర్చు చేస్తారు. విందు, వినోదాలు, లగ్జరీ జీవితానికి వ్యయాలు, ఇష్టమైన వార్తలు వింటారు. సంతానము లేదా తల్లిగారి నుంచి లాభాలుంటాయి. భూమి అభివృద్ధికి కృషి.

## కార్తిక మాసము (12.11.2015 నుండి 11.12.2015 వరకు)

